REGISTERED No. 1118.

విడివ(తిక అణా

అనుబంధము

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
B. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 8-10-39 ఆదివారము MADRAS, SUNDAY OCTOBER 8, 1939 { No. 167

314465

జర్మను విమానముల దాడి

వర్కింగు కమిటీ చర్చలు

పరాసుసేనలపై జర్మనుల దాడి

మూడుప్రాంతములనుండి చొచ్చుకొనివచ్చు ప్రయత్నము

పరాసులు జర్మనుల వెనుకకు తరుమగొట్టుట

ఒక్కరోజులో పండ్రెండుమారులు జర్మనువిమానములు దండెత్తివచ్చెను

జర్మనులు పరాసు సైన్యముల నెదుర్చుట

దుర్బలస్థానములు కనిపెట్టుటకు

లండను, అక్టోబరు 7:—

పశ్చిమరంగమున, సార్‌బ్రూకెను— రైను ప్రాంతములకు మధ్య మూడు ప్రదేశములలో పరాసుసైనిక శ్రేణులలోనికి చొచ్చుకొనివచ్చుటకు జర్మనులు తీవ్రముగ ప్రయత్నించుచు, పరాసుసైన్యపు పంక్తులు సెదిర్చి పోరాడుచున్నారు.

జర్మనువిమానము లీదినమున పన్నెండుపర్యాయములు, పరాసుసైన్యముల నెదిర్చెను. కాని పరాసులు, శతఘ్నులతోడను, మరఫిరంగులతోడను అగ్నిగోళముల కుప్పించి వానిని తరుమగొట్టిరి.

పరాసుసైన్యములపై బలవత్తరముగ దాడిని ప్రారంభించుటకుగాను, ముందుగా పరాసుసైనిక పంక్తు లేయేప్రాంతములలో దుర్బలముగనున్నవో కనిపెట్టుటకుగాను, జర్మను లీవిధముగ నేడెదిర్చియుండు రని యూహింపబడుచున్నది. కాని జర్మనులు పరాసుసైనిక స్థానముల నేమాత్రము చలింపచేయజాలక పోయిరి.

నేటిదినమున, జర్మనులు, సార్‌బ్రూకెనుకు ఆగ్నేయ ప్రాంతమున తీవ్రతరముగ పరాసులదలపడిరి. ఈప్రాంతమున పోరాటము తీవ్రతరముగ సాగుచున్నటులు, జర్మను, పరాసు ప్రకటనలు రెండునుగూడ ధృవపరచుచున్నవి.

పరాసుశతఘ్నులు సుండ్లవర్షమును కురిపించుచున్నవిషయమును జర్మను ప్రకటన అంగీకరించుచు, ఇది జర్మనుసేనలకు వత్తిడికలిగించుచున్నదని వర్ణించుటచే, వారిస్థితి ఆప్రాంతమున ఆందోళనగలిగించుచున్నదని భావింపవలసియున్నది. మాగినాటు ప్రాకారశ్రేణిని ఎదుర్చుటకు వచ్చు జర్మనువిమానదళము, యుద్ధరంగమునం దీప్రాంతమునుండియే దండయాత్రల సాగించునని పరాసు అధికారులు భావించుచున్నారు. ఈప్రాంతమున జర్మను పహరాసైన్యములుగూడ చురుకుగానున్నవి.

నిన్నమధ్యాహ్నము పరాసువిమానములు కొన్ని సరిహద్దులదాటి జర్మనుప్రాంతములలో సైనికపరిస్థితుల గమనించివచ్చుటకు గాను ఖాళీవద్ద రైనునదిని దాటుటకు ప్రయత్నింపగా, జర్మనువిమానములు ఎదిర్చి నిలువరించెను. ఉభయపక్షముల విమానములును చాలసేపు పోరాడెను.

పరాసువిమానములు, జర్మనువిమానములచేతను, విమానమారకశతఘ్నులచేతను తరుమగొట్టబడెనని జర్మనులు ప్రకటించుచున్నారు. తమ విమానములు ఏమియు నష్టపడలేదనియు, పరాసువిమానములు మాత్రము గాడెస్‌బర్గుసమీపమున బలవంతముగ క్రిందికి దిగునటుల చేయబడెననియు, అందున్న నలుగురు పనివారును ఖైదీలుగ పట్టుకొనబడిరనియు జర్మను ప్రకటన తెలుపుచున్నది.

ఒక పరాసువిమానము పడగొట్టబడెను

బర్లిను, అక్టోబరు 8:—

రైనునదిపై నిన్న జర్మను పరాసువిమానములకు జరిగిన ఆకాశపోరాటమున, గాడెస్‌బర్గువద్ద నొక పరాసు విమానము నేలగూల్చబడెను అని జర్మను సైనికాధికారులు ప్రకటించుచుండిరి. ఇదిగాక మరియొక పరాసువిమానము క్రిందకు దిగునటు లావర్పబడెను. అందున్న పైమానికులు నలుగురు ఖైదీచేయబడిరి. జర్మను విమానముల కెట్టి నష్టమును గలుగలేదు.

పరాసు పహరావిమానములు బాన్‌వద్ద రైనునదిని దాటుటకు ప్రయత్నించెను. కాని వెనుకకు తరుమగొట్టబడెను. అని జర్మను సైనికాధికారులు ప్రకటించిరి. (రూటరు)

సార్‌బ్రూకెను ప్రాంతమున పోరాటము

పారిస్, అక్టోబరు 7:—

శత్రులస్థితి నన్వేషించుటకు అగ్రభాగమున నిలుపబడు సైన్యములకును శత్రులతో చురుకైన పోరాటములు జరిగెననియు, అందు సార్‌బ్రూకెనుకు ఆగ్నేయముగ పోరాట మధికముగ జరుగుచున్నదనియు పరాసు సైనికశాఖవారు ప్రకటించిరి.

మూసెల్లే-సారుల మధ్యప్రాంతమున ఉభయపక్షముల శతఘ్నిదళములును ఒకరిపై నొకరు ఫిరంగిసుండ్లను వర్షించుకొనుచున్నవి.

అక్టోబరు మొదటివారమున పరాసు నౌకాదళము-జర్మనీకి ఉద్దేశింపబడిన 30 వేల టన్నుల సరకును పట్టుకొని స్వాధీనపరచుకొనెను. అని పరాసు అధికారులు ప్రకటించిరి. (రూటరు)

బ్రిటిషునౌకను శత్రువిమానము లెదిర్చెను

లండను, అక్టోబరు 7:—

ఉత్తర సముద్రప్రాంతమున శత్రువులుమాటు పెట్టిన మందుగనులను తీసివేయుచున్న రెండు బ్రిటిషు "మైన్‌స్వీపరు" నౌకలను నిన్నమధ్యాహ్నము శత్రువిమానములు ఎదిర్చెను. ఏపక్షము వారికినిగూడ నష్టము గలుగలేదు. అని బ్రిటిషు నౌకాదళమువారు ప్రకటించుచున్నారు. (రూటరు)

పరాసు అధ్యక్షుడు యుద్ధరంగమును మరల దర్శించెను

లండను, అక్టోబరు 8:—

పరాసు ప్రభుత్వాధ్యక్షుడగు లిబరన్‌గారు నిన్నటిదినమున యుద్ధరంగమున కరిగి సైన్యముల పరీక్షించి వచ్చిరి. మిత్రమండలి ప్రధానసేనానియగు జనరలు గామ్లిన్‌గారు గూడ వెంట నుండిరి. సంగ్రామారంభమైన తరువాత లిబరన్‌గారు యుద్ధరంగమునకు జరుట కిది రెండవమారు. (రూటరు)

ఫ్రాంసులో బ్రిటిషు సైన్యములు

పారిస్, అక్టోబరు 7:—

పరాసురంగమున ఆంగ్లపరాసు సైనిక సహకారసన్నాహములు పూర్తిగా వచ్చుచున్నవని విమానదళాధికారియగు సర్ సిరిల్ న్యూరిలుగారు నుడివిరి.

న్యూరిలుగారును, గామిలిన్‌గారును, వెయిల్లిమిన్‌గారును గలసి నిన్నటిదినమున ఆంగ్లపరాసు సైనిక నివహములు కలసి సాగించవలసిన యుద్ధవివరముల గురించి చర్చించిరి.

బ్రిటిషువిమానదళము లపుడే సమస్తవిధములగ యుద్ధవిమాన విశేషములతో పరాసుదేశమును చేరి తమకు ప్రత్యేకింపబడిన ప్రదేశములకు జని పనిని ప్రారంభించుచున్నవి. ఇంకను అనేకవందల విమానములు వచ్చుచున్నవి.

మిత్రమండలివారు త్వరలో ఆకాశముపై తమ యాధిపత్యమును నెలకొల్పుకొనగల స్థితియందున్నారు. అని సైనికాధికారులు తెలిపిరి. (రూటరు)

కెనడాసైన్యములు ఏప్రిలులో చేరును

అట్టావా, అక్టోబరు 7:—

ఐరోపా యుద్ధరంగమునకు పంపుట కుద్దేశింపబడిన సైనిక పటాలములు సిద్ధమగుచున్నవి. రాబోవుసంవత్సరారంభప్రాంతమున నీసైన్యములు ఐరోపా రంగముల చేరగలవు. ఈ సైన్యములకు మేజరు జనరలు మేక్నాటనుగారు సేనానాయకత్వము వహించెదరని ప్రధానమంత్రిగారు నేడు ప్రకటించిరి. (రూటరు)

ఆల్జీరియా వదలివేయబడెను

స్టాక్‌హోం, అక్టోబరు 7:—

సెప్టెంబరు 30 తేదీన జర్మనులచే పట్టుకొనబడిన కీలురేవుకు తీసుకొనపోబడిన ఆల్జీరియా అను స్వీడనుదేశపు స్టీమరు, ఇపుడు వదలివేయబడెను.

ఆల్జీరియానౌక, ఇనుమును, కాగితపుగుజ్జును వేసుకొని జెనోవాకు మొదట బయలుదేరియుండెను. (రూటరు)

అమెరికాతీరమున విదేశ జలాంతర్గామి

న్యూయార్క్, అక్టోబరు 7:—

మియామికి 15 మైళ్లదూరమున గడచినబుధవారమునాడొక జలాంతర్గామి కనిమించెను. అది విదేశీయ జలాంతర్గామియని స్పష్టముగ గుర్తుపట్టబడెను. అని రూజువెల్టుగారి కార్యదర్శులలో నొకరు అధికార హోదాతో ప్రకటించిరి. ఈ జలాంతర్గామి ఏదేశపుదో, దానికెటులు కనిపెట్టితో వెల్లడింపబడలేదు. (రూటరు)

రషియా—ఇస్టోనియా ఒడంబడిక

క్రొత్తకోర్కెలకు ఇస్టోనియా నిరసనము

బర్లిను, అక్టోబరు 7:—

రషియా-ఇస్టోనియాల వర్తకపు ఒడంబడిక ఒడబోరుల సహాయ నియమముగలది. మాస్కోలో సంతకములయినది దానిని ఇస్టోనిఅధ్యక్షుడు ఆమోదించినట్లు జర్మను అధికారవార్త ప్రకటించెను.

స్టాకుహోము, అక్టోబరు 7:—

రషియా ప్రభుత్వము ఓసెలు, డాగో అను రెండు ద్వీపములు పూర్తిగను, ఇస్టోనియాతీరమునందున్న రెండు హార్బరులను క్రొత్తగ కోరుటయే గాక ఇస్టోనియా మధ్యభాగమునందు దక్షిణమున రషియాసైనిక కేంద్రీయములను స్థాపించుటకును సూచించుచున్నది. ఈ క్రొత్తకోర్కెలను నిరాకరించుటకు ఇస్టోనియా ప్రయత్నించుచున్నదనియు, రష్యా ఇస్టోనియా ఒడంబడిక ప్రకారమే ప్రవర్తించవలెనని కోరుచున్నదనియు టాలీనినుండి తంతి వచ్చెను.

ఇస్టోనియా—జర్మనీ ఒడంబడిక

బెర్లిను, అక్టోబరు 7:—

జర్మనీతో క్రొత్తవర్తకపు ఒడంబడిక చేసికొనుటకు ఇస్టోనియా అధ్యక్షుడు అంగీకరించెనని ప్రకటించబడెను.

ఫిన్లండుకు రషియా ఆహ్వానము

రాజకీయార్థిక ఒడంబడిక చేసికొనగోరుట

హెల్సింకి, అక్టోబరు 7:—

రాజకీయార్థిక ఒడంబడికగూర్చి రాయబారములు జరుపుటకు ప్రతినిధులకు మాస్కోకు పంపమని రషియాప్రభుత్వము ఫిన్లండునకు ఆహ్వానము పంపెను. ఫిన్‌లండు ప్రభుత్వంవారు ఆ విషయం ఆలోచించుచున్నారు.

సైనిక సమీకరణము

ఫిన్‌లండు తనతటస్థతనునకుభంగంలేకుండా రక్షించుకొనుటకు కొంత రిజర్వుసైన్యమును సిద్ధంగానుండమని ఉత్తరువు చేసెను (రూటరు)

జర్మనీ-లాట్వియా ప్రజలను మార్చుకొనుట

రీగా, అక్టోబరు 7:—

ప్రభుత్వప్రకటన యిట్లుగలదు:- అల్పసంఖ్యాక వర్గములను మార్చుకొనుటను గూర్చి జర్మను ఛాన్సలరు (హిట్లరు) ప్రకటించిన ప్రకారము, లాట్వియాయందు నివాసమున్న జర్మనులను జర్మనీకి పంపివేయుటను గూర్చి లాట్వియా ప్రభుత్వ అనుమతిని బడయుటకు రీగాలోనున్న జర్మను మంత్రి విదేశాంగ మంత్రిని జూచెను. లాట్వియా ప్రభుత్వము, యీ చర్యకు అడ్డు చెప్పదలచుకోలేదు.

జర్మనీ ప్రజల విషయమున యీ సమస్య చాల సులభమయినదే కావచ్చును. కాని జర్మనుజాతీయులై లాట్వియా పౌరులుగానున్న వారినివిడయమై చిక్కులేర్పడును. ఈప్రజల మార్పును గూర్చిన సమస్యలన్నింటిని పరిష్కరించుచు ఒక సంధి చేసుకొన వలసియుండును." (రూటరు)

రషియా-లిథువానియా సంధి

రషియాకు క్రొత్త నౌకాశ్రయము

మాస్కో, అక్టోబరు 7:—

లిథువానియా ప్రధాని సేనాధికారి జనరలు రక్షితిసు, ఉర్బిసిసు, బిజాస్కసుగార్లు నిన్నరాత్రి క్రెమ్లిను చేరిరి. రషియా లిథువానియా ఒడంబడికగూర్చి మాలటావుగారితో సంప్రదించెదరు. ఈ ఒడంబడిక త్వరలో సంతకము కానున్నది.

దీనివలన లిథువానియాలో నొక నౌకాదళాశ్రయము రషియాకు ఒసంగబడును. (రూటరు)

రషియా-టర్కీ ఒడంబడిక

నిన్నరాత్రి సంతకమయ్యెను

లండను, అక్టోబరు 7:—

రషియా-టర్కీ ఒడంబడిక నిన్నరాత్రి సంతకములసునని ఇస్తాంబులులో అధికారులు తెలిపినట్లుగ రోము రేడియోవార్త చెల్పుచున్నది. (రూటరు)

అమెరికా యుద్ధనౌకను భగ్నపరచుటకు కుట్ర

వాషింగటను, అక్టోబరు 7:—

"అరిజోనా" అను అమెరికను యుద్ధనౌకను భగ్నము గావించుటకు శత్రువులు కుట్రచేసిరని, గట్టి వదంతులు వ్యాపించియున్నవని "లాసేంజిల్సు ఎగ్జామినరు" ప్రకటించుచున్నది. యుద్ధనౌకయందలి యంత్రములను జలాశయములను శిథిలపరచుట కత్నింపబడెనని వదంతిగనున్నది.

కేంద్రప్రభుత్వ అన్వేషణశాఖాధికారి యగు హూవరుగారు ఈ వదంతుల గురించి తమ శాఖవారు అన్వేషణల గావించుచుండి రనియు ఇందుకుగాను తాను స్వయముగ గూడ లాస్ ఏంజిల్సునకు వెళ్లదలచితి ననియు దెలియజేసిరని సాన్ ఫ్రాన్సిస్కోనుండి వార్తలు వచ్చెను. (రూటరు)

బాల్టికుప్రాంతమున రష్యాకు "మాగినాటు" ప్రాకారశ్రేణి

కోనాస్, అక్టోబరు 7:—

బాల్టికు సరిహద్దు ప్రాంతములలో రష్యా ప్రభుత్వమువారు శత్రుదుర్భేద్యమగు మాగినాటు ప్రాకారశ్రేణిని నిర్మించుటకు సోవియటు ప్రభుత్వమువారు నిశ్చయించుకొని రని ఇచటి వార్తాపత్రికలు ప్రకటించుచున్నవి. (రూటరు)

బాహామియా, మొరావియాలకు జర్మను సైన్యము

లండను, అక్టోబరు 7:—

బాహామియాలోను, మొరావియాలోను శాంతిని కాపాడుటకుగాను జర్మను ప్రభుత్వమువారు 7 వేల జర్మను సైన్యమును పంపిరి. (రూటరు)

చీనాసేనల విజయము

దేశమందంతట విజయోత్సాహము

జాపానుకు ఎన్నడులేని వోటమి

చాంగుకింగు, అక్టోబరు 7.—

చంగ్షాయుద్ధమునందు చీనాకు గల్గిన విజయమునకై చీనాయందంతటను విజయోత్సవము జరుపబడుచున్నది. చంగుకింగు నగరమునందు దినమంతయు బాణసంచా కాల్చబడెను. రాత్రి దీపాలతో ఊరేగింపు జరిగెను.

చాంగ్షాకు ఉత్తరమున చీనా సేనలు నిన్నను ఇంకను 20 మైళ్లుముందునకు పోయినవని దెల్పుచు ప్రత్యేకవార్తాపత్రికసంచికలు ప్రకటించి మోటారు లారీలలో తెచ్చిపంచుచున్నారు.

19 దినముల చాంగ్షాయుద్ధము

నేటికి 19 దినములనుండి జరుపుచున్న చాంగ్షాయుద్ధమునందు జాపానువారు యిదివరకెన్నడు పొందనంత విషాదకరమగు ఓటమిని పొందిరని చీనావారనుచున్నారు. జాపాను 30,000 మంది సైనికుల శవములను యుద్ధరంగమున విడచినదని తెలిపిరి.

జపానుసేనలను చీనాసేనలు గత రెండునెలలలో 28 మైళ్లు వెనుకకు నెట్టినవి. 10,000 మంది జాపాను సైనికులు చనిపోయిరి.

షింషుయందు చీనా ఓటమి

టొకియో, అక్టోబరు 7:—

షింషులోయయందు జాపానుసేన 8 డివిజనుల చీనా సేనను నాశనము చేసినట్లు జాపాను సైనికాధికారులు దెల్పుచున్నారు. ఇదికియంగ్సు రాష్ట్రమునందు జరిగినది. 7000 మంది చీనాసైనికులు యుద్ధరంగమున చచ్చిపడిరి. (రూటరు)

జపాను ఉద్యోగుల రాజీనామా

ఉపసంహరించుకొనబడెను

లండను, అక్టోబరు 7:—

జాపాను విదేశకార్యాలయమునందు భిన్నాభిప్రాయములకల్గి 90 మంది ఉద్యోగులు రాజీనామా నిచ్చియుండిరి. వారిపుడు ఉపసంహరించుకొనిరనియు, తగవు పరిష్కరించబడెననియు తెలుపబడెను. (రూటరు)

డెన్మార్కుపందులు

ఇంగ్లండునకు ఎగుమతినిరోధం

కోపెనహేగను, అక్టోబరు 7:—

సముద్రయానమునందు రవాణాసౌకర్యములు చెడినందున ఇంగ్లండునకు డెన్మార్కుపందులను ఎగుమతిచేయ వీలులేదని, సప్లయిచేసే గ్రామీణులకు మాంసవ్యాపారస్థులు తెలియజేసిరి. కావలిస్తే జర్మనీకి ఎగుమతి చేస్తామనిరి.

అంత 600 మంది రయితులు, పందులకొపరులు సభచేసి ఇంగ్లండుతో యీవ్యాపారం మానుకొనిన దేశానికి నష్టమని ఇంగ్లాండునకే ఎగుమతి చేయవలెనని తీర్మానించిరి. (రూటరు)

క్రొత్తపోలండు ప్రభుత్వం

విదేశాంగమంత్రి లండనుపోవును

లండను, అక్టోబరు 7:—

పోలండు క్రొత్తి ప్రభుత్వం విదేశాంగమంత్రి అగస్టు జలాస్కిగారు వచ్చేవారం లండనువచ్చి రెండు మూడు దినములుండి హాలిఫాక్సుప్రభునితోను, యుద్ధమంత్రివర్గముతోను చర్చించెదరు.

సర్ హోవార్డుకెన్నార్డుగారు పోలిషుప్రభుత్వంవద్ద బ్రిటిషురాయబారి పదవిని స్వీకరించిరి. (రూటరు)

బెల్గ్రేడు, అక్టోబరు 7:—

బ్రిటిషు వర్తక రాయబారులు యుగోస్లోకియాకు రానున్నారు. (రూటరు)

జెక్కు-ప్రభుత్వం

లండనులో స్థాపింపబడును

డా॥ బీన్సుగారి ప్రయత్నం

లండను, అక్టోబరు 7:—

క్రొత్తజెకోస్లావోకియాప్రభుత్వము త్వరలో లండనులో ముఖ్యస్థాన మేర్పాటుచేసుకొనును. డా॥ బీన్సుగారు ప్రాతఅధ్యక్షుడు తిరిగి అధ్యక్షతవహించును. లండను, పారిసు లందేగాక యితరదేశాల ముఖ్యపట్నములందుగూడ రాయబారాలు జరుగుచున్నాయని డా॥ బీన్సుగారి సహోద్యోగి యొకడు తెలిపెను.

క్రొత్తప్రభుత్వము అపుడే స్థాపింపబడినదనవార్త అసత్యము. డా॥ బీన్సుగారు ప్రస్తుతం పారిసులోనున్నారు. త్వరలో లండను రానున్నారు. (రూటరు)

రూజువెల్టు మధ్యవర్తిత్వము

యూరోపు యుద్ధం అంతమొందించుటకు

సెనెటరు పిటుమనుగారి పరతులు

న్యూయార్కు, అక్టోబరు 7:—

యూరోపులో శాంతిచేకూర్చుటకు మధ్యవర్తిగా అధ్యక్షుడు రూజువెల్టుగారు ప్రయత్నించవలెనని సెనెటు సభ్యులలో అభిప్రాయము ప్రబలియున్నదని వాషింగటను వార్త తెల్పుచున్నది యూరోపుయుద్ధము ముగించుటకు చెర్లినునుండివైనసరూచనలువచ్చునో, అవకాశము విడువక అధ్యక్షుడు శాంతిస్థాపనకు ప్రయత్నించవలెనని తటస్థచట్ట వివాదమునందలి యిరుపక్షములవారును తమ అభిప్రాయమును తెలియజేసిరి.

ఇతర తటస్థరాజ్యములతో కలసి, అవకాశము జారవిడువక యూరోపులో రాజీకుదుర్చుటకు అధ్యక్షుడు ప్రయత్నించవలెను. అని సెనెటరు జాన్సనుగారు తీర్మానము ప్రతిపాదించిరి. గౌరవప్రదమగు శాంతి చేకూరునని నమ్ముచున్నానని. అమెరికా అధ్యక్షుడు అందుకు తనప్రయత్నములు చేయుటకు ఎట్టి ఆక్షేపణలేదని.

పిటుమనుగారి పరతులు

మంచుగ యుద్ధంచేయుచున్న రాజ్యాలవారు సంధికై ప్రయత్నించుచున్నటులస్పష్టంగా రుజువయి, తన అభిప్రాయములు అంగీకరించబడునని నమ్మకంకల్గుచో అధ్యక్షుడు రూజువెల్టుగారు ప్రయత్నించుటకు వెనుదీయరు. అంతమాత్రమున అతడు తప్పక జోక్యము కలిగించు కొని మధ్యవర్తిగ నుండునని భావింపరాదు. అని విదేశవ్యవహారముల సంఘాధ్యక్షులగు సెనెటరు పిటుమనుగారు దెలిపిరి.

ఎవ్వరు కోరలేదు

వాషింగటను, అక్టోబరు 7:—

అధ్యక్షుడు రూజువెల్టుగారిని మధ్యవర్తిగ నుండుమని కోరుచు జర్మనీనుండి ఎవ్వరు కోరలేదు. ప్రభుత్వమువారికి అట్టి సూచన ఏకీంలేదని కార్డెలుహల్లుగారు పత్రికా ప్రతినిధులకు దెలిపిరి.

ఆటంకాలు

యూరోపు వ్యవహారములందు మధ్యవర్తిగ నుండుటకు రూజువెల్టుగారికి రెండు ఆక్షేపణలు గలవు (1) హిట్లరు వాగ్దానములను తిరిగి రద్దుచేసుకొనవలను పూచీలేదు. (2) జకోస్లోవోకియా. పోలండుదేశముల స్థిరముగ బానిసలుగానుంచే ఒడంబడిక గావించుట అసాధ్యము.

పోలండు, జకోస్లోవోకియాలను ఐర్లాండు కున్నటువంటి అధివేశ రాజ్యస్వత్వ మొసంగుటకు హిట్లరు పూచీపడినచో అతని సదుద్దేశమునకు నిజమగు తార్కాణమనని "న్యూడీలు" వారులు అభిప్రాయపడుచున్నారు. (రూటరు)

కాంగ్రెసు కార్యసంఘసభ

ఢిల్లీసంభాషణలగూర్చి చర్చలు

కాంగ్రెసుమంత్రులపై ఫిర్యాదుల విచారణ

గాంధి, రాజాజి చర్చలో పాల్గొనుట

వార్ధా, అక్టోబరు 7:—

ఈవారాళ ప్రొద్దున్న భారతకాంగ్రెసు కార్యసంఘసభ రెండు గంటల సేపు జరిగింది. మళ్లీ మధ్యాహ్నం 2 నుండి రాత్రి 8 గంటలదాకా కార్యసంఘసభ జరిగింది. మొత్తం 8 గంటలసేపు సభ జరిగింది. మహాత్ముడు మధ్యాహ్నం 2½ కు వచ్చి సాయంకాలం 5½ కు సెగాంకు వెళ్లిపోయినాడు.

కార్యసంఘ సభ్యులందరున్నూ సి. రాజగోపాలాచారి ఆచార్యా నరేంద్రదేవు జయప్రకాశ నారాయణగార్లున్నూ సభకు వచ్చారు.

మహాత్మాగాంధి జవహర్‌లాలు, పటేలు, రాజేంద్రప్రసాదుగార్లు తమకున్నూ రాజప్రతినిధికిన్నీ జరిగిన సంభాషణల వివరాలను సభలో తెలిపారు. తనకూ జిన్నాగారికి జరిగిన సంభాషణల వివరాలను కూడా జవహర్‌లాలుగారు సభ్యులకు తెలియజేశారు. 9 వ తేదీని భారతకాంగ్రెసు సంఘసభలో యుద్ధాన్నిగురించి వుపపాదించవలసిన తీర్మానములను కార్యసంఘంవారు సిద్ధపరుస్తారు.

జమయతులు లేమా నాయకుల రాక

రాజేంద్రప్రసాదుగారు జమయతులు లేమా సంఘనాయకులైన మౌలానా కిఫాయితుల్లా మౌలానా అహమదు సయ్యదుమహమదు జజగుగార్లకు కూడా ఆహ్వానాలను పంపారు. అస్వస్థతగా వుండడంవల్ల కిఫాయితుల్లాగారు రాలేదు. తిక్కినవారిద్దరూ వచ్చారు. వీరు రేపు కార్యసంఘ సభకు వస్తారని తెలిసింది. (అ. ప్రె)

కాంగ్రెసు మంత్రులపై నిందలు

కాంగ్రెసుమంత్రివర్గాలవారు ముస్లిములపట్ల అన్యాయం చేస్తున్నారని ముస్లింలీగువారు మోపిన నిందల నిజానిజాలను కార్యసంఘంవారు పరిశీలిస్తున్నారు. మదరాసు ప్రధానమంత్రి సి. రాజగోపాలాచారిగారు కూడా చర్యలో పాల్గొన్నారు.

మధ్యాహ్నంసభ

మధ్యాహ్నంసభలో పనిఅంతగా జరిగినట్లు లేదు. బిసుమంచ్రరాయి, ఆచార్య నరేంద్రదేవుగార్లుయీవాళ సాయంకాలం వార్ధావచ్చారు. రాగానే వారు కార్యసంఘసభకు వచ్చారు. 9 వ తేదీ సోమవారం మహాత్మునకు జన్మదినమగుక మహాత్ముడు ఆనాడు కార్యసంఘసభకు రాడు. రేపుమధ్యాహ్నం కార్యసంఘసభకు మహాత్ముడు వస్తాడు. 9 వ తేదీనుంచి ప్రతిరోజూ ఉదయం కార్యసంఘసభయున్నూ మధ్యాహ్నం భారత కాంగ్రెసుసంఘసభయున్నూ జరుగుతూవుంటాయి.

ఆసాం ప్రధానమంత్రిరాక

దిగబాయి నూనెగనుల సమస్యనుగురించి కార్యసంఘంవారు చర్చిస్తారు. అందునిమిత్తం ఆసాం ప్రధానమంత్రి జి. ఎన్. బార్డోలీగారు వార్ధా వస్తున్నారు. ఈవారాళ వీరు కలకత్తానుంచి వచ్చారని కలకత్తానుంచి వార్తవచ్చింది. (యు. ప్రె)

నేడుదయం సభ

వార్ధా, అక్టోబరు 8:—

నేడుదయం కాంగ్రెసు వర్కింగు కమిటీ జరిగినపుడు గాంధిగారు రాలేదు. మౌలానా షరీదుగారు, సయ్యదుగార్లు జమయతులు లేమాయందు గావింపబడిన యుద్ధప్రతికూల తీర్మానం గూర్చి వర్కింగుకమిటీ వారికి తెలిపిరి.

అ. భా. కాంగ్రెసుసంఘసభ్యులు పలువురు నేడుదయం వచ్చిరి. డా॥ రామమనోహర లోహియాగారు, సూసాని, కమలేశ్వరపాండ్యగార్లను జయప్రకాశ నారాయణగారు సన్మానించిరి. సోషలిష్టు మకాంకకు గొంపోయిరి. సోషలిష్టు కార్యవర్గసభ నేడురాత్రి జరుగును. (యు ప్రె)

నేడుదయం వర్కింగు కమిటీసభకు సభ్యులందరువచ్చిరి. ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన రాజగోపాలాచారి, మున్నగువారుగూడ వచ్చిరి.

జమయతులేమా ప్రతినిధులు ఉదయం మౌలానా అబులకలాం ఆజాదుగారితో సంభాషించిరి. (అ. ప్రె.)

వార్ధాకు నాయకుల ప్రయాణము

బెజవాడ, అక్టోబరు 7:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ అధ్యక్షులు కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులును ఆనరబుల్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు వార్ధాలో జరగు వర్కింగుకమిటీసభ నిమిత్తం నిన్న సాయంత్రం ఎక్స్‌ప్రెసునందు వార్ధాకు వెళ్లిరి. ఆ రైలులోనే మద్రాసు ప్రధానమంత్రి రాజగోపాలాచారిగారు కూడా వెళ్లిరి. (స్వ. వి.)

రాజకుమారి అమృతకౌరు

రాజకోట, అక్టోబరు 8:—

నిన్న విమానంపై వచ్చిన రాజకుమారి అమృతకౌరు నేడు రాజ్‌కోట్ పోలీసులను వెంటబెట్టుకొని బ్రిటిషు ఏజెంటు ఇ. సి. గిబ్సుగారిని, దివాన్ బహదూర్ వల్లభదాసుగార్లనుకూడ కలుసుకొనెను. తాను రాజకీయ కార్యములపై రాలేదని విలేఖరి యడుగగ చెబెను. (అ. ప్రె.)

కాంగ్రెసుసంఘ సభకు ఏర్పాట్లు

సభ్యులతీర్మాన పరంపరలు

భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం — ఆంధ్రరాష్ట్రం

అన్నిప్రాంతాలనుంచి సభ్యులు విశేషంగావచ్చి చేరుచున్నారు

వార్ధా, అక్టోబరు 7:—

"వార్ధాలో భారతకాంగ్రెసుసంఘసభను జరపడానికి సన్మానసంఘంవారు నిర్ణయించిన హాలు చాలాపెద్దదికారు కనుక పత్రికవిలేఖరులలో కొద్దిమందికి మాత్రమే టిక్కెట్లు యివ్వబడును. ఇదివరకు సన్మానసంఘమువారికిదరఖాస్తులను పంపినవారికి వారు స్థానాలను నిర్ణయించారు. వారిపత్రికల విలేఖరులకు టిక్కెట్లియ్యబడవు. ఇటుపైని దరఖాస్తులను పంపే దినపత్రికలకుకూడా టిక్కెట్లియ్యబడవు. ఇదివరకు దరఖాస్తులను పంపిన దినపత్రికల విలేఖరులున్నూ న్యూసుడేజెన్సీల విలేఖరులున్నూ వార్ధారాగానే సన్మానసంఘంవారు వారికి టిక్కెట్లు యిస్తారు. అని భారతకాంగ్రెసు కార్యదర్శి ఆచార్యకృపాలినీగారు ప్రకటించారు.

కలకత్తానుంచి సభ్యులు బయలుదేరుట

భారతకాంగ్రెసుసంఘసభలో పాల్గొనడానికి బెంగాలు సభ్యులైన డా॥ కుదేశ్‌చంద్రబెనర్జీ, ఆమరఫుద్దీను అహమదు చౌదరీ నిహారేందుదత్తుమజుందారుగార్లు మొదలైనవారు చాలామంది యీవాళ సాయంకాలం వార్ధాకు బయలుదేరారు. వీరిలో కొందరు నాగపూరులో సామ్రాజ్యప్రతికూలసభలో పాల్గొనేటందుకు వెళ్లారు.

ఆసామునుంచి ప్రధానమంత్రి

గోపీనాథ్ బార్డోలీ, రాష్ట్రీయకాంగ్రెసు సంయోజకుడు హేమచంద్రబెరువా, విష్ణుమొయాదీ, సిద్ధినాథ శర్మగార్లు యీవాళ మధ్యాహ్నం కలకత్తా వచ్చారు. వీరుకూడా యీవాళ సాయంకాలం వార్ధాకు బయలుదేరారు. (అ. ప్రె)

భారతకాంగ్రెసు సంఘసభ మూడు రోజులుమాత్రమే జరుగుతుంది

భారతకాంగ్రెసుసంఘసభ 9 మొదలు 11-వ తేదీవరకూ మాత్రమే జరుగుతుంది. ఈసభలకు గాంధిమహాత్ముడు రాడని తెలిసింది.

46 తీర్మానాలు వచ్చుట

భారతకాంగ్రెసుసభలో ఉపపాదించగోరుచూ సభ్యులు యిప్పటివరకు 46 తీర్మానాలను భారత కాంగ్రెసుకార్యాలయంవారికి పంపారు.

1. పి. భాదురీగారు—"యుద్ధంలో మరుగుగా అసహకారమోత్యమం జరగాలి."

2 ఇంకొకరు—ఇదే తీర్మానం.

3. సత్యమూర్తిగారు— "కాంగ్రెసుసభ్యులు మతరాజకీయపార్టీలోను సభ్యులుగా వుండగూడదు."

4. స్వామి గోవిందానందగారు—"భారత కాంగ్రెసు కార్యసంఘసభలో 23 మంది సభ్యులుండాలి."

5. దివాకరపట్నాయకుగారు:— "ఉత్కళ ప్రధానమంత్రి విశ్వనాథదాసుగారిమీద చింతామణిమిశ్రగారు మోపిన నిందలనుగురించి విచారణ చెయ్యడానికి ఒక హైకోర్టుజడ్జీని నియమించవలెను."

6. రాజకుమార చక్రవర్తిగారు "ఒక సరిహద్దుల సంఘమును నియమించవలెను."

7. స్వామిగోవిందానందగారు—"ఇటుపైని భారతకాంగ్రెసు కార్యసంఘసభలను అలహాబాదులోనే జరుపుచూ వుండాలి."

8. రాజకుమార చక్రవర్తిగారు—"రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలను కాంగ్రెసు మంత్రివర్గాలను గురించి నిబంధనలుండాలి."

9. గోవిందానందగారు—"భారతకాంగ్రెసు సంఘసభలు మూడునెలలకొకసారి ఢిల్లీలో జరుగుచూ వుండాలి"

10. బలజేవసింగుగారు—బ్రిటిషు యిండియాలో మాత్రమే కాంగ్రెసువారు యుద్ధ విషయంలో సహాయం చేస్తారు.

11. శంకరకురవిట్టోగారు— కర్ణాటకమును ప్రత్యేకరాష్ట్రంగా చెయ్యాలి.

12 అతులకుమారుగారు—బెంగాలు మిథిల (బీహారు) దేశాలను భాషలబట్టి విభజించాలి.

13. దివాకరపట్నాయకుగారు— రాష్ట్రాలలో స్థానికసంస్థలను రద్దుచెయ్యగూడదు.

14. డి॥—కాంగ్రెసువారి మీద అవిశ్వాసతకు విధించబడ్డ శిక్షలు వన్నిటినీ రద్దుచెయ్యాలి.

15. ఇంకొకరు—ఇదే తీర్మానం.

16. ఎస్. డి. శంకరుగారు—మైసూరు స్టేటు కాంగ్రెసువారి నధికరించుట.

17. ఎస్. బి. రఘుగారు—రాష్ట్రీయ దొరతనాలకు పరస్పర సహాయం జరగాలి.

18. సోమనాథంహిరేగారు—కాంగ్రెసు మంత్రులు కరవశాసనాలను రద్దుచెయ్యాలి.

19. ఇంకొకరు—ఇదే తీర్మానం.

20. గోవిందానందగారు—భారతకాంగ్రెసు సంఘసభ్యులను భారతకాంగ్రెసు సంఘంవారు కార్యసంఘసభ్యులనుగా యెన్నుకోవాలి.

21. అలసరిశాస్త్రిగారు—. సంస్థాన ఉపసంఘాన్ని యేర్పరచాలి.

22. ఎస్. ఎల్. కపిలరుగారు—యుద్ధంగురించి కార్యసంఘంవారి తీర్మానమును యీసభ వారామోదిస్తున్నారు.

23. అతులకుమారుగారు—త్రిపుర కాంగ్రెసు మహాసభ జరిగిన తరువాత అవిశ్వాసత కాంగ్రెసువారికి విధించబడ్డ శిక్షల నన్నిటిని రద్దు చెయ్యాలి.

24. కపికరుగారు—రాష్ట్రాలలో వలంటీరు దళములను యేర్పరచాలి.

25. ఎస్. కె. శంకరుగారు—సంస్థానాల ప్రజలకు సహాయం చెయ్యాలి.

26. మహామదు యామినఖానుగారు—సుభాష్ సుభాసుగారికి విధించబడ్డ శిక్షను రద్దుచెయ్యాలి.

27. బలదేవసింగుగారు — కొన్నిమతముల మీద యుద్ధంలో సహాయం చెయ్యాలి.

28. పట్నాయికుగారు — మధ్యరాష్ట్రాల మంత్రి మిశ్రగారు రాజీనామానియ్యాలి.

29. మందేశ్వరశర్మగారు—మదరాసు మంత్రులు నిర్బంధంగా హరిజనులను సుళ్లలోకి పంపగూడదు.

30. యామినఖానుగారు—వార్తాలనుగురించి సరిహద్దు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘంవారితీర్మానమును రద్దుచెయ్యాలి.

31. ఇంకొకరు—ఇదే తీర్మానం.

32 గోవిందానందగారు—1939 డిశంబరు నెలాఖరుదాక సుభాషుబోసుగారినే మళ్లీ భారత కాంగ్రెసు అధ్యక్షునిగా యెన్నుకోవాలి.

33. విష్ణుశరణుగారు—మహాత్మ గాంధి, సుభాషుబోసు, నరేంద్రదేవు, జయప్రకాశనారాయణ, మౌలానా హుస్సేను అహమదు మదని, ఎం. ఎన్. రాయిగార్లు కూడా భారతకాంగ్రెసు కార్యసంఘంలో సభ్యులుగా వుండాలి.

34. మందేశ్వరశర్మగారు—యుద్ధతీర్మానం.

35. అనంతశిశనం అయ్యంగారు — ఆంధ్రదేశమును ప్రత్యేకరాష్ట్రంగా చెయ్యాలి.

36. ఇంకొకరు — ఇదే తీర్మానం.

37. గోవిందానందగారు—భారతకాంగ్రెసు మహాసభను యీప్పటినుంచి ఆరువులలో జరపాలి.

38. యామినఖానుగారు — కాంగ్రెసులో అయికమత్యంకలగాలి.

39. మందేశ్వరశర్మగారు — కాంగ్రెసుసంఘాలలో మార్పులు.

40. ఇంకొకరు — ఇదే తీర్మానం.

41. యామినఖానుగారు — భారత కాంగ్రెసు వలంటీరుదళము నేర్పరచాలి.

42. మందేశ్వరశర్మగారు—హిందూ ముస్లిం ఐక్యతను కలిగించాలి.

43. గోవిందానందగారు — కాంగ్రెసుమహాసభ జరగబోవడానికి ముందుగా కార్యసంఘసభ తీర్మానించాలి.

44. అలసరిశాస్త్రిగారు —యుద్ధతీర్మానం.

45. మందేశ్వరశర్మగారు—ఆంధ్రదేశమును ప్రత్యేకరాష్ట్రంగా చెయ్యాలి.

46. కుమారానందగారు — యుద్ధతీర్మానం.

(యు. ప్రె.)

సుభాస్‌చంద్రబోసుగారు

రాజప్రతినిధితో మాట్లాడనుండుట

కలకత్తా, అక్టోబరు 7:—

ఈనెల 10వ తేదీని సుభాషుచంద్రబోసుగారు ఢిల్లీలో రాజప్రతినిధితో మాట్లాడుతారు.

బోసుగారు గౌహాతీనుంచి యీవాళసాయంకాలమే కలకత్తా వచ్చారు. రాజకీయఖైదీల విడుదలనుగురించి బెంగాలుమంత్రి ఫజ్లుల్‌హకుగారితో బోసుగారు యీవాళసాయంకాలం అరగంటసేపు మాట్లాడారు.

నాగపూరులో సామ్రాజ్య ప్రతికూలసభలో పాల్గొనడానికి బోసుగారు యీవాళసాయంకాలం బొంబాయి మెయిలులో కలకత్తానుంచి నాగపూరువెళ్లారు. (అ. ప్రె.)

మరివకవార్త

బోసుగారు గౌహాతీనుంచి యీవాళమధ్యాహ్నం 12 గంటలకు ఆసాంమెయిలులో కలకత్తా వచ్చారు. రేపురాత్రి కలకత్తానుండిఢిల్లీ వెళతారు. ఇప్పుడు బోసుగారు నాగపూరువెళ్లారు. నిహారేందు దత్తుగారు ఢిల్లీవెళ్లి గాంధిమహాత్ముడు మొదలైన నాయకులతో మాట్లాడివచ్చినందున దత్తుగారు రా వివరాలనన్నిటిని బోసుగారికి తెలియజేశారు. (యు. ప్రె.)

కాన్పూరులో 144 సెక్షను

తప్పుడుప్రకటనలు చేయరాదను ఉత్తరువు

కాన్పూరు, అక్టోబరు 7:—

ఫాక్టరీ పనివారిలో అశాంతి ప్రబలియుండుటచేత కార్మికులకు ఉద్రేకము కలిగించునట్టి అబద్ధపు ప్రకటనలను, వదంతులను ప్రజలకు భయము కలిగించువార్తలను ప్రచారము చేయరాదని కాన్పూరుజిల్లా మేజిస్ట్రేటు 144 సెక్షను క్రింద ఉత్తరువు జారీచేసియున్నారు. ఈ ఉత్తరువు 2మాసములవరకు అమలులో నుండును. పికెటింగు చాలవరకు శాంతముగానే జరుపుచున్నారు. 9 మందిని కొట్టినట్లు, ఆటంకపెట్టినట్లు తెలియవచ్చినది. (అ. ప్రె.)

కాంగ్రెసుతీర్మానము

బ్రిటను దొరతనంవారి ప్రకటన

ఈనెల 20 తేదిని వెలువడుతుంది

రాజప్రతినిధి మరికొందరిని కూడా ఆహ్వానించుట

ఢిల్లీ, అక్టోబరు 7:—

యుద్ధాన్నిగురించి కాంగ్రెసువారు చేసిన తీర్మానాన్నిగురించి బ్రిటిషుదొరతనంవారి ప్రకటన యీనెల 20 వ తేదీని వెలువడుతుంది. ఈనెల 16 వ తేదీనాటికి రాజప్రతినిధి వివిధ పక్షాల నాయకులందరితోను జరుపుతూవున్న సంభాషణలన్నీ పూర్తి అవుతాయి. తరువాత రాజప్రతినిధి వీటినిగురించి బ్రిటనుదొరతనంవారికి తెలుపుతాడు. వారు ఆలోచించి సాధ్యమైనంత త్వరలోనే ఒక ప్రకటనచేస్తారు.

భారత మిత్రవాదసంఘాధ్యక్షునకు ఆహ్వానం

భారత మిత్రవాదసంఘాధ్యక్షులైన ప్రకాశ నారాయణ సప్రూగారికి కూడా రాజప్రతినిధి వద్దనుంచి ఆహ్వానంవచ్చింది. సప్రూగారు యీనెల 18 వ తేదీని రాజప్రతినిధితో మాట్లాడుతారు. (యు. ప్రె.)

కాంగ్రెసుతోను ముస్లింలీగుతోను

ఒడంబడిక చేసుకోగూడదు

డా॥ మూంజీగారు మొదలైన హిందూనాయకుల ఆందోళనం

ఢిల్లీ, అక్టోబరు 6:—

ఇండియా దొరతనంవారు భారత హిందూ మహాసభవారితో ఆలోచించకుండా కాంగ్రెసువారితోను లీగువారితోను ఒడంబడిక చేసుకోగూడదు. వారాలాగుచేస్తే హిందువులు దొరతనంవారికి సహాయంచెయ్యడానికి వీలుండగు. దీనినిగురించి ఆలోచించడానికి త్వరలోనే ఢిల్లీలో హిందూనాయకులసభ జరుగుతుందని డా॥ మూంజీగారు ప్రకటించారు.

"మూంజీగారు చేసిన ప్రకటన నిజమే అని తోస్తుంది. ఇది నిజమే అయితే కాంగ్రెసుకు పతనంతప్పదు. గాంధిమహాత్ముడు జీవించియుండగానే కాంగ్రెసుకు యిటువంటి పతనమును కలిగించినందుకు జిన్నాగారిని ప్రశంసించవలసింది. కాంగ్రెసువారు బుద్ధిపూర్వకంగా జిన్నాగారికిన్నీ ముస్లింలీగు వారికిన్నీ పూర్తిగా లొంగిపోయారు. కాంగ్రెసు జాతీయమహాసభ అనడానికిన్నీ భారతప్రతినిధిసభ అనడానికిన్నీ ఇపుడెంతమాత్రం వీల్లేదు. హిందువులకు కాంగ్రెసు ప్రతినిధికాదు. కాంగ్రెసు ముస్లింలకు ప్రతినిధి కాదు. ముస్లిం మొదటినుంచి చెబుతూనేవున్నారు. పెక్కుకోట్ల మంది హిందువులు అత్యధికమైన త్యాగం చెయ్యడంవలనే కాంగ్రెసుకు దేశంలో యింత అధికమైన పలుకుబడి కలిగిందనే సంగతిన్నీ గాంధి మహాత్ముడున్నూ జవహర్‌లాలుగారున్నూ మరచిపోగూడదు. హిందువులు సహజంగా చాలా సోరిమిలవారేగాని మితిమీరిపోతే వారుకూడ తిరగబడకమానరు. కాంగ్రెసు హిందువుల ప్రతినిధి కావడం దొరతనంవారు తెలుసుకోవాలి. హిందూమహాసభతో ఆలోచించకుండా ముస్లింలీగుతో వడంబడిక చేసుకోడానికి కాంగ్రెసుకు అధికారంలేదు. కాబట్టి యీ వడంబడికను దొరతనం వారామోదించగూడదు. ఇప్పుడైనా మహాత్ముడు కల్పించుకొని కాంగ్రెసును ఆత్మహత్యనుంచి కాపాడు తాడనినమ్ముకున్నాము." అని భారత హిందూమహాసభ కార్యాలయంవారు ప్రకటించారు. (యు. ప్రె.)

కాంగ్రెసు భారతీయుల కందరికి ప్రతినిధికాదు

రావుబహదరు ఎం. సి. రాజాగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 8:—

భారతదేశంలో వున్న ప్రజలకు యావన్మందికి కాంగ్రెసు ఒక్కటే ప్రతినిధి అని చెప్పడానికి కాంగ్రెసువారికి అధికారం లేదని ఇండియామంత్రి జట్లండుప్రభువు చెప్పడంలో తప్పేమీలేదు. ఇండియాలో ఇతరరాజకీయపార్టీలు కూడా వున్నాయి. ఈ పార్టీలలో నిమ్నజాతుల పార్టీకూడా చాలాముఖ్యమైనదే. ఈ పార్టీవారు ఎల్లప్పుడూ దొరతనంవారికి విధేయులుగనే వున్నారు. కాంగ్రెసువారి పార్టీవారికి యేవిధమైన సహాయంచెయ్యలేదు. దొరతనం వారి పార్టీవారి హక్కులను కాపాడవలెను. ఇటుపైని చేయబడే రాజకీయ సంస్కరణలవల్ల చిన్నపక్షాలకు కూడా రక్షణలు హక్కులు న్యాయంగా లభించవలెను. ఇపుడు బ్రిటను దొరతనం వారి సామ్రాజ్యకాంక్ష క్రమక్రమంగా తగ్గిపోతోంది. వారు ప్రజాపరిపాలన విధానమునే పెంచుగా అనుసరిస్తున్నారు. కాని కాంగ్రెసువారు మాత్రం ప్రజాపరిపాలన పద్ధతిని వదిలేసి నిరంకుశ పద్ధతినే అవలంబిస్తున్నారు." అని రావుబహదరు ఎం. సి. రాజా భారత నిమ్నజాతి సంఘాధ్యక్షుడు) గారు ప్రకటించారు. (అ. ప్రె.)

పాలస్తీనా క్రొత్తసైన్యం

అసత్యవార్తల ఖండనం

లండను, అక్టోబరు 7:—

అరబ్బులతో పోరుటకు యూదుల క్రొత్త సైన్యమును బ్రిటిషు ప్రభుత్వంవారు తయారు చేయుచున్నట్లు యిటీవల జర్మనీనుండి అరబ్బీ భాషలో రేడియోవార్తలు బయలుదేరినవి. ఇది అసంభవమని అధికారులు చెప్పుచున్నారు. పాలస్తీనా రక్షణకు అచల సైన్యమును క్రొత్తగ తయారుచేయుటే అవసరమగుటో అరబ్బులను యూదులను గూడ సరిసమానంగా సైన్యంలో చేర్చుకొందుమనిరి. (రూటరు)

ఖైదీలుగనున్న శత్రుజలాంతర్గాముల ఉద్యోగులు

లండన్, అక్టోబరు 7:—

బ్రిటిషువారిచే ఖైదీలుగా పట్టుకొనబడిన జర్మను జలాంతర్గాముల యధికారులు, పెట్టుమూల్ ల్యాండుప్రాంతమున మనోహరమగు భవనమున ప్రవాసమునందుంచబడిరి. ఇది ఇదివరకు హైకర్సుహాస్టలుగ నుండెడిది. ఇపుడు, దీనిని స్థానికముగ ప్రజలు జలాంతర్గాముల హోటలు అని వ్యవహరించుచున్నారు. ఈ భవనమున గల విశాలమగు హాలునందు పెద్దగ్రంథాలయముగూడ అమర్చబడెను. దీనియందు ఇపుడు కొన్ని జర్మను గ్రంథములుగూడ చేర్చబడెను. ఇచటనుంచబడిన నిర్బంధితుల వినోదార్థము ఇంటిలోనేగూర్చొని ఆడుకొనదగిన ఆటలకును, బయట ఫుట్‌బాలు మొదలగు క్రీడావినోదములకునుగూడ ఏర్పాటు జరపబడుచున్నవి. నిర్బంధితులందరును ఆరోగ్యముగ నుత్సాహముగను వున్నారు. క్రమశిక్షణ గూడ చాల బాగుగనేయున్నది. (రూటరు)

ముసోలోని ఉపన్యాసం

యుద్ధం,హిట్లరుగూర్చి ఏమీలేదు

రోము, అక్టోబరు 7:—

ముసోలోనిగారు ఫ్లాజోవినీజియాయందు సార్డీనియానుండి వచ్చిన 500 మంది ఫాసిస్టు నాయకులకు ఉపన్యసించెను. ఉపన్యాసము 20 నిముషము లుండెనుగాని,అందు హిట్లరు ఉపన్యాసంగూర్చిగాని, యుద్ధంగూర్చిగాని ఒక్క మాటగూడ లేదని రోము రేడియోవార్తనుబట్టి తెలియుచున్నది.

రషియా విమర్శించలేదు

మాస్కో వైరులెసు రేడియోయందు జర్మనీ భాషలో చెప్పినవార్తలందు హిట్లరు ఉపన్యాసముపై ఎట్టినిమర్శ తెలుపబడలేదు.

స్పెయినులో మెప్పు

మాడ్రిడు,అక్టోబరు 7:—

హిట్లరు ఉపన్యాసము హెచ్చుగా సద్భావముతో రాజీని సూచించుచున్నదనియు, ప్రజాప్రభుత్వ రాజ్యములు దానిని జాగ్రత్తగ పరిశీలనీయము పత్రిక లన్నియు వ్రాసినవి.

టర్కీలో నిరాశ

ఇస్తాంబులు, అక్టోబరు 7:—

హిట్లరు ఉపన్యాసంవలన శాంతి చేకూరునని ఆశలేదని టర్కీపత్రిక లన్నియు భావించుచున్నవి. తాను ప్రారంభించిన యుద్ధమును సమర్థించుటకు వృథాగా ప్రయత్నించెనుగాని హిట్లరు సరియగు సూచనలేమియు చేయలేదని ఒకపత్రిక వ్రాసెను.

జర్మను ప్రెసిడెంట్పేపను

లండను, అక్టోబరు 7:—

జర్మనుప్రెసిడెంట్పేపను రేడియోవార్తలుకొన్నాళ్లనుంచి నిలచిపోయి, నేడు మరల హిట్లరు ఉపన్యాసవిమర్శతో ప్రారంభమయినవి.

"బ్రిటిషు ఫ్రాంసులతో గాక, తనతోను తన క్రూరప్రభుత్వంతోను యుద్ధంచేసి చివరకు కాంతిబడయుదుమని హిట్లరు ఎరుంగును. నీచ్చ యుద్ధమునకు జర్మనులు సహింపరు, యిష్టపడరని తెలిసియే హిట్లరు శాంతి కోరుచున్నాడు. హిట్లరు కోరేది శాంతికాదు. "పరబలంయొక్క విజయం." (రూటరు)

న్యూజిలండు సానుభూతి

వెలింగటను, అక్టోబరు 7:—

న్యూజిలండు పార్లమెంటు నేడు సమావేశమై అత్యంత అవసరం ఉంటేతప్ప తిరిగి ప్రజలవరకు జరుగదు. ఆక్లండుప్రధాని ఫ్రేజరుగారు తాను ప్రజాప్రభుత్వ విధానములను బలపరచి, దౌర్జన్యపు అక్రమదాడిని ఎదిరించుటకు కంకణము కట్టుకొంటిమని తెలిపిరి.

దేశంయొక్క అప్పనిధానము నాలుగులక్షల పౌండ్ల ప్రభుత్వమునకు సర్వాధికారం యివ్వబడెను. నాలుగులక్షల అవసరంగా వెచ్చింపబడదని ప్రధానితెలిపెను. (రూటరు)

బ్రిటిషువర్తకులు కొనుగోలు సంఘసభ్యులు వేలంలో వెలలోలములుగా యున్నారు. యుద్ధసమయమున ఇంగ్లాండునకు కనడానికి పట్టి సహాయంకావాలో కనడా ఉత్పత్తిదారులకు తెలియజేసిరి. అటనుండి అమెరికాకుపోయెదరు. (రూటరు)

అమెరికా సైన్యవృద్ధి

వాషింగటను, అక్టోబరు 7:—

సైన్యసంఖ్యను పూర్తిగ 280,000 వరకు పెంచుటకు నిశ్చయించినట్లు యుద్ధకార్యాలయమువారు ప్రకటించిరి. ఇది శాంతిసైన్యము నందుండలసిన గరిష్ఠ సంఖ్య. క్రొత్తసైనికులు 65,000 మంగి, 5 తెలిజనులవారును శీతకాలము నందు శిక్షణపొందెదరు. యుద్ధమునకు తయారుగ నుంచబడును. (రూటరు)

పార్లమెంటు ఎన్నికలు

యుద్ధంనించి పోటీలేక జరుగుట

లండను, అక్టోబరు 7:—

యుద్ధసమయమున రాజకీయ పార్టీలన్నింటి సభ్యత ననుసరించి సర్ తామసు ఇన్సుకిపు(లార్డు ఛాన్సలరు) గారి స్థానే పార్లమెంటునకు సర్ డైమోకుగారును (యూనియనిస్టు) డెర్బిషైరు ప్రతినిధిగ హ్యూమోల్సనుగారును (యూనియనిస్టు) పోటీలేకుండ ఎన్నుకొనబడిరి. (రూటరు)

స్వీడను ఋణము

క్రొత్తవిమానముల కొరకు

స్టాకుహోము, అక్టోబరు 7:—

102 క్రొత్త విమానములు నిర్మించుటకు 360 లక్షల క్రోనులు, ఏడు నీటిలో మందుగనులను నిర్మాణంచుచు స్టీమరులు కట్టుటకు 150 లక్షల క్రోనుల ఋణమును ప్రభుత్వమువారు చేయుచున్నారు. (రూటరు)

మన్‌జిల్‌గాకై సత్యాగ్రహము

సింధుప్రభుత్వ ప్రకటనము

సత్యాగ్రహము సాగింప నాయకుల సంకల్పము

కరాచీ, అక్టోబరు 7:—

మంజిల్‌గాను మహమ్మదీయులకు తిరిగి యిచ్చు విషయమై ప్రభుత్వంవారికను ఉత్తరవులు గావింపలేదని తెలియుచున్నది.ప్రభుత్వమువారు నిర్ణయమునకు రాక్షసోపాయచేత శాంతసత్యాగ్రహము నాపమని కౌన్సిల్ ఆఫ్ ఆక్షను డిక్టేటరు ప్రకటనగావించెను. సక్కూరులో 200 మందినుంచి 5000 మంది సత్యాగ్రహము గావింపవెళ్లుచున్నారని ఆయన చెప్పెను. మంజిల్‌గా వ్యవహారమునుగూర్చి ప్రజలకు తెలుపుటకు సర్ అబ్దుల్లా హారూన్ మున్నగు నాయకులు రేపు యిచ్చటికి వచ్చుచున్నారు. (అ ప్రె.)

ప్రభుత్వమువారి ప్రకటన

దౌర్జన్యము నాపుటకు న్యాయసమ్మతమునగు తమ అధికారములను తామిదివరకు ఉపయోగింపకుండి రనియు,ఇంకను దౌర్జన్యములు జరుగుచో తాము కఠినచర్య కైకొనవలసి వచ్చునని యు సింధుప్రభుత్వము వారొక ప్రకటనములో తెలుపుచున్నారు. నాయకులు జనుకనుండి రాజకీయోద్దేశ్యములతో యిబ్బందులు కలుగకేయుచుండి రనియు, అమాయకులగు ప్రజలను తప్పుత్రోవలలో చెట్టుకుండి రనియు, దౌర్జన్యములు జరుగుచుండగా వెనుకనుండి చూచు నాయకులపై తాము తగిన చర్యకైకొందుమని యు వారు తెలుపుచున్నారు. ప్రభుత్వమువారు బలవంతమునకు గాని, ఒత్తిడికిగాని లొంగరు. స్థితిగతులను విచారించి అవసరమైన చర్యకైకొందురు. అసమర్థులగు ఈ నాయకులనుబట్టి నెవ్వరును వినవద్దని ప్రభుత్వమువారు తెలుపుచున్నారు. సత్యాగ్రహము నాపు చేయవలెను. శాసనములను లంఘించి దౌర్జన్యముతో అక్రమించిన మంజిల్‌గా భవనమును ఖాళీచేయవలెను. అప్పుడే తగాదాపని క్రమసరని ప్రభుత్వం వారనుచున్నారు.

ప్రధాని అభిప్రాయము

తనకును కొందరు ముస్లింనాయకులకును విభేదములుండెను. అవిభేదముల నవకాశముగా గొని వీదివారును, నిరపరాధులగు నవ ప్రజలను వీరు నాయకులు కష్టములపాలు గావించుట అత్యంతము శోచనీయమని ప్రధాని అల్లాబక్షుగారు చెప్పిరి. నాయకులచేయు కృత్రిమము తెలియక తామధర్మమునకైకష్టపడుచుండిరని వారనుకొనుచుండిరి. అన్ని సంఘముల వారును ఓర్పుతో ప్రభుత్వమువారి నిర్ణయమునకై వేచియుండవలెనని ఆయన కోరుచున్నాడు. సంఘముయొక్క క్షేమమును, ధర్మసూత్రములను విచారించి తాము నిర్ణయములు గావించుదు రని ఆయన చెప్పుచున్నాడు. (అ. ప్రె.)

జనపనారమిల్లులలో సమ్మె

కలకత్తా, అక్టోబరు 7 :—

సైనాటియందలి నుమియా జనపనారమిల్లులను, జగత్‌దలియందలి ఆంగ్లో - ఇండియా జనపనారమిల్లులోను నేడు పనివారు సమ్మెచేసిరి. రెండుమిల్లులుమూయబడియున్నవి. ఆర్థికమాంద్యమువలన 10 సంవత్సరములక్రితము ఆపివేయబడిన బోనస్సునుతిరిగియిచ్చుటకై పనివారు సమ్మెచేసిరని తెలియుచున్నది. (అ. ప్రె.)

బెంగాలు ప్రధాని

కలకత్తా, అక్టోబరు 8:—

వైస్రాయిగారి ఆహ్వానంపై వారిని చూచుటకు బెంగాలు ప్రధానమంత్రి ఫజలులుహాకుగారు నేడురాత్రి ఢిల్లీపోవుచున్నారు. (అ.ప్రె.)

శ్రీ అల్లూరి రామకృష్ణం రాజుగారి హత్య కేసు

సబుమేజిస్ట్రేటుకోర్టులో ప్రథమవిచారణ

గ్రంథి రామానుజయ్యగారి సాక్ష్యము

(ప్రత్యేకవిలేఖరి)

మకాం: భీమవరం, అక్టోబరు 5—

భీమవరం స్టేషనకి దుమేజిస్ట్రేటు గారయిన కొవ్వలి వెంకట నరసింహారావుగారి యెదుట జరుగుచున్న శ్రీ అల్లూరి రామకృష్ణంరాజుగారి హత్యకేసు ప్రథమవిచారణలో మరికొందరు సాక్షులు నేడు విచారింపబడిరి.

గ్రంథి రామానుజయ్యగారు

నేడు ప్రథమమున విచారింపబడిన గ్రంథి రామానుజయ్యగారిట్లు చెప్పిరి. నేను పంచాయతీవారివద్దనుండి, సంతపాట పాడితిని. పాట మొత్తం రు 3700/- కు మూరుకు పాడితిని. పాట సొమ్ము అంతే బోర్డువకు చెల్లించితిని. వాయిదాల ప్రకారం పూర్తిగా చెల్లించితిని. దానికి పంచాయతీబోర్డువారిచ్చిన రశీదులలో కొన్ని రామకృష్ణంరాజుగారి కిచ్చితిని. ఈ రశీదులు ముట్టినట్లు రామకృష్ణంరాజుగారు రశీదు వ్రాసి యిచ్చినారు. ఆరశీదు ఏమైనదో నుర్తు లేదు. సంతపాటదారులలో గ్రంథి రామానుజయ్య అనేమనిషి వేరే ఎవరూలేరు. పంచాయితీబోర్డు చైర్మెనుగారి సంతకములో కాకి యింకా ఉన్నదని నోటీసు యిచ్చినారు. రామకృష్ణంరాజుగారు నేను బాకీయున్నట్లు చెప్పినారు. నేను బాకీ లేదంటిని. అట్లయితే రశీదులు చూపించమని అన్నారు. దానిమీద రశీదులు వారికిచ్చినాను. నేను తాలూకా కాంగ్రెసు యువసంఘమువారి యెదుట, స్టేటుమెంటు యిచ్చినాను.

అందు "పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగారైన నారాయణమూర్తిగారికే స్వయముగా చెల్లించితిని" అని వ్రాయబడియుండెను. అది సరియే. ఈసాక్షిని, నందమూరి బ్రహ్మానందంగారి తరఫు వకీలు కాళ్ళకూరి రాజన్నగారు క్రాసుపరీక్షచేయగా అతడిట్లు చెప్పెను.

"నేను పైదెలుపబడిన స్టేటుమెంటుబోర్డులో దాఖలుచేసితిని. కాంగ్రెసు సంఘ సబ్‌కమిటీ వారు విచారిస్తూయుండే వారివద్ద దాఖలుచేసితిని. రామకృష్ణంరాజుగారి మృతి, వారు చనిపోయిన నాలుగైదురోజుల తర్వాత తెలిసినది. రామకృష్ణంరాజుగారు చనిపోకపూర్వం బ్రహ్మానందంగారు చెన్నపట్టణం వెళ్లినారు. ఎన్ని రోజులక్రితం వెళ్లినారో జ్ఞాపకములేదు. చనిపోయినరోజున వారు గ్రామములో లేరను కొనెదను లేరు.

తరువాత గన్నాబత్తుల రంగారావుగారి తరఫున శ్రీ సుంటూరి పిరరాఘవులుగారు చేసిన క్రాసు పరీక్షలో సాక్షి ఈ క్రింది విషయములు చెప్పెను.

"సంతపాటసొమ్ము నావద్ద నుండి పంచాయతీబోర్డు బంట్రోతులు తీసికొని వెళ్ళేవారు. మేము బంట్రోతుల చేతిలో పెట్టెడువారము. డబ్బు ఎప్పుడూ సుమారుగా కిచ్చేవారముగాని, నారాయణమూర్తిగారిచేతి కివ్వలేదు. సుమారుగా గోదావరిగా, పంచాయతీబోర్డుగుమాస్తాలు, డబ్బు పట్టుకొని వెళ్లిన తర్వాత 2,3 రోజులకు బంట్రోతులు రశీదులు తెచ్చి యిచ్చెడివారు.

ప్రశ్న:— మీరు నారాయణమూర్తిగారికి సొమ్ము చెల్లింపలేదు అని చెప్పుచున్నారు. మీరిచ్చిన స్టేటుమెంటులో "నారాయణమూర్తి గారికే చెల్లించినాను" అని వ్రాసియేరేమి?

జవాబు:— బంట్రోతులకు చెల్లించినామని వ్రాస్తే ఏమౌను? పైచైర్మెనుగారికి చెల్లించినామని వ్రాయకపోతే, మాకు వాయ్యతగా ఉంటుందేమోనని అలాగు వ్రాసినారు.

ప్రశ్న:—మీరు చెప్పిన దాని అర్థ మిదేనా? "బంట్రోతులకు చెల్లించినామనిన మీ జవాబు దారీ పోక్కి, మీరు తిరిగి చెల్లించుకొనవలసివచ్చునని, వైచైర్మెనుగారికి చెల్లించినామని అనిన మీ మీద నేమీ పడకుండా ఉండునని మీ యుద్దేశమా?

జవాబు:—నేను.

దీనిపై స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు సాక్షిని తాను క్రాసుపరీక్షచేయుటకు అనుమతి అడిగెను. అందులకు కారణముగా, ఈసాక్షి, క్రాసుపరీక్షలో, తాను మొదట చీఫ్‌పరీక్షలో చెప్పిన విషయములకు విరుద్ధముగా చెప్పెననియూ, అందువలన మొదట తాను గావించిన వాగ్మూలము, రద్దుచేయుటకీగా ప్రవర్తించవలెననియూ, అవియూ గాక చీఫ్ పరీక్షలో చెప్పని క్రొత్త విషయములు క్రాసుపరీక్షలో చెప్పియుండెననియూ చెప్పిరి.

దీనికి జవాబుగా రామచుల్లుగారు, సాక్షి, చీఫ్ పరీక్షలో చెప్పినదానికి విరుద్ధముగా చెప్పలేదనియూ, అందు అస్పష్టముగా చెప్పిన విషయములను క్రాసుపరీక్షలో స్పష్టముజేసెననియూ, చీఫ్ పరీక్షలో పంచాయతీబోర్డువారు సొమ్ము చెల్లించెనని చెప్పిన విషయము, క్రాసుపరీక్షలో బోర్డుబంట్రోతులకు చెల్లించితినని మాత్రము చెప్పెనని నుడివిరి. కనుక సాక్షి నీవిషయములో క్రాసుపరీక్ష చేయరానదని.

శ్రీ రాజన్నగారు కూడ అటులనే వాదించిరి.

మేజిస్ట్రేటు గారు యిరు పక్షములవారి వాదనలను విని, శ్రీ ఘంటా రాజుగారి క్రాసుపరీక్షలో సాక్షి తాను మొదట చెప్పినవిషయములకు వ్యతిరేకమగు జవాబులిచ్చియుండెననియూ, రాజన్నగారి క్రాసుపరీక్షలో సాక్షి తాను చీఫ్ పరీక్షలో చెప్పనటువంటి క్రొత్తవిషయములను చెప్పెననియూ, అందువలన పై యిరువురు క్రాసుపరీక్ష చేసిన క్రాసుపరీక్షపైన, పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు తిరిగి క్రాసుపరీక్ష చేయుటకు అనుమతి యిచ్చుచుండినయెడల నియమానుడివిరి.

దీనిపైన శ్రీ అడవి రామారావుగారు సాక్షిని క్రాసుపరీక్షచేయగా అందు సాక్షి ఈక్రింది విషయములు నుడివియుండెను.

"బ్రహ్మానందంగారికి నాకూ బంధుత్వంలేదు. అయినా మాది ఒక ఊరే. ఏ పోలీసువారూ నన్ను ఈ రసీదులనుసరించి ఎప్పుడూ ఏమీ అడుగలేదు. నాకు సమన ఈరోజున నేవచ్చినది. ఈమధ్యగాని, ఈరోజునగాని రంగారావుగారిని నేనుకలసికొనలేదు. ఫలానివిధముగా సాక్ష్యం చెప్పవలసినదని రంగారావుగారుగాని, నల్లం నారాయణమూర్తిగారుగాని నన్ను కోరలేదు. పంచాయతీబోర్డుకు చెల్లించనుండిన సంతపాటసొమ్ములు బంట్రోతులచేతులలో పెట్టెడివాడను. ఎవరికిచ్చినానో వారిపేరు జ్ఞాపకంలేదు. సొమ్ము మా యింటివద్దనే యిచ్చేవాడను. సొమ్ము నారాయణమూర్తిగారి కివ్వలేదనీ, బంట్రోతులకు యిచ్చెడివాడననీ ఇపుడు కోర్టులో గాక యింకెవరితోనూ ఎప్పుడూ చెప్పలేదు. అవసరము కలుగలేదు.

జిల్లా పంచాయతీఆఫీసరుగారు వచ్చి నావద్ద సాక్ష్యము తీసికొన్నారు. వారివద్దకూడా నారాయణమూర్తిగారికే కట్టినాను అని చెప్పితిని. బంట్రోతులకు కట్టితినని వారితో చెప్పలేదు. ఇంతకు పూర్వము నేను తాలూకా కాంగ్రెసుసంఘము వారికి యిచ్చిన స్టేటుమెంటు చదివివినిపించినారు. అందులోనిసంగతులన్నీ నిజమని మేజిస్ట్రేటు గారితో చెప్పినాను.

ప్రశ్న:— అందులో "సదరుసొమ్ములు మావద్దకూ పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగారైన గన్నాబత్తుల నారాయణమూర్తిగారికి చెల్లించి వేసియున్నాను" అనియున్నది. అనినిజమేనా?

జవాబు:— నిజమే.

ప్రశ్న:— "సదరుసంతపాట మొత్తం నేను స్వయముగా శ్రీ నారాయణమూర్తిగారికి దఫదఫాలుగా చెల్లించియున్నాను" అన్నమాట నిజమేనా?

జవాబు — నిజమే

"ఈ స్టేటుమెంటు దస్తూరి ఎవరిదీ తెలియదు. ఇది నేను వ్రాయలేదు. ఎవరువ్రాసినదీ జ్ఞాపకములేదు దీనిని బ్రహ్మానందంగారు వ్రాయించి సంతకము పెట్టమనలేదు. నేనేవ్రాయించితిని. దీనిని నేను ఎప్పుడువ్రాయించితినో ఎక్కడ ఎవరిచేత వ్రాయించితినో చెప్పలేను. దీనిని బ్రహ్మానందంగారిద్వారా కాంగ్రెసుకమిటీవారికి పంపలేదు. నేనేస్వయముగా పట్టుకొనివెళ్లి యిచ్చితిని. ఫలానివారి కిచ్చితిని చెప్పలేను. తాలూకాబోర్డులో యిచ్చితిని. నేను యిచ్చినఆఫీసు తాలూకాబోర్డు అనుకుంటానా. సంతపాటలు పాడబడిన స్థలంలోనే తీసికొనివెళ్లి యిచ్చితిని. ఆఫుడు బ్రహ్మానందంగారు వైచైర్మెనుగాలేరు. రామానుజరాజుగారున్నారు. అక్కడ నేనేసెరిగినవారురామానుజరాజుగారుతప్ప వేరే ఎవరూలేరు. కాంగ్రెసువారున్నారు గాని వారిపేరు తెలియదు.

బ్రహ్మానందంగారు చెన్నపట్నంవెళ్లేటప్పుడు నేను స్టేషనుకు వెళ్లి సాగనంపలేదు. వారు చెన్నపట్నం వెళ్లానన్నారుగనుక వెళ్లినారనుకున్నాను రామకృష్ణంరాజుగారు ఎపుడు మరణించినారో జ్ఞాపకము లేదు.

విచారణ కొనసాగుచున్నది.

* * *

సబుడివిజనలు మేజిస్ట్రేటుగారి సాక్ష్యము

ఈ కేసులో ఆప్రూవరు పదిమి పచ్చయ్య అనే చిన వెంకటాపయ్యయొక్క నేరము ఒప్పుదల స్టేటుమెంటు రికార్డుచేసిన భీమవరం సబుడివిజనలుమేజిస్ట్రేటుజనాబ్ మహమ్మదుఅబ్దుల్ అజీజ్ గారు రెండవసాక్షిగా విచారింపబడిరి. వారు తమ సాక్ష్యమునం దీక్రింది విషయములు నుడివియుండిరి.

పోలీసువారు 5-7-1939 వ తేదీని, పదిమి పచ్చయ్య అనేచిన వెంకటాపయ్యయొక్క నేరము ఒప్పుదల స్టేటుమెంటు రికార్డుచేయవలసినదని నన్ను వ్రాతిమూలముగా కోరిరి. సదరు నిందితుడు భీమవరం సబ్‌జైలులో యున్నట్లు తెలియుటచే అతనిని 6-7-39 ఉదయం 11గంటలకు నాసిదుట హాజరు పెట్టవలసినదిగా సబ్‌జైలు సూపరింటెండెంటునకు వ్రాసితిని. ఈలోగా అతను పోలీసువారెవరికీ అందుబాటులో నుండకుండ చూడవలసినదని కూడ వ్రాసితిని. పచ్చయ్య ఆప్రకారము 6-7-1939 ఉదయం 11 గంటలకు నాకోర్టులో హాజరుపెట్టబడెను. నిందితుని సబ్‌జైలులో పెట్టుటకు వ్రాయబడిన వారంటు చదువుటవలనను, అతని ప్రశ్నించుటవలనను, అతనా క్రింద పేర్కొనినట్లు సబ్‌జైలునందుండబడినట్లునూ, పోలీసువారి స్వాధీనమునుండి విడువడి ఇంకనూ 24 గంటలైన కాలేదనీ తెలిసికొంటిని. కనుక నేను పచ్చయ్యతో అడిగిన ప్రశ్నలు వేనికినీ అతను జవాబీయవలసిన బాధ్యత ఎంతమాత్రము లేదని తెలియజేసితిని. అతనిని అప్రూవరుగాచేయ ఉద్దేశములేదని తెలియజేసితిని. అదియూకాక అతను చెప్పబోవు విషయములు అతనిని వ్యతిరేకముగా ఉపయోగించబడవచ్చునని చెప్పితిని. గాని పచ్చయ్య తాను వాగ్మూలమిచ్చుటకు సిద్ధముగా యుండుటనియూ, తాను దోషి కొనినవాడననియూ, తాను వాగ్మూలమిచ్చినందువలన కలుగబోవు ఫలితములను గ్రహించి యుండుటనియూ తాను ఆంధ్రవిశ్వవిద్యాలయములో బి ఏ ప్యాసైతినని చెప్పెనని యూ ఇంగ్లీషు బాగుగా మాట్లాడును, అర్థముచేసికొనగల శక్తిగలవాడనియు వ్రాసితిని. అతను చేయబోవు స్టేటుమెంటు పూర్తిగా స్వబుద్ధివలననే చేయుచున్నాడని నేను పూర్తిగా సంతృప్తి నొందితిని తరువాత స్టేటుమెంటును వివరముగా రికార్డుచేసితిని చదివి పచ్చయ్యగా వించిన నేరము ఒప్పుదల స్టేటుమెంటులోక్క సత్యమైన సరియైన రికార్డు నేను స్టేటుమెంటు రికార్డు చేయుటకు ముందు ఇండియన్ పీనల్‌కోడు 164 వ సెక్షనులోని విషయములూ, ఇతర రూల్సునూ అతనికి వివరించితిని. స్టేటుమెంటు వ్రాయుట పూర్తియైన తర్వాత అతనికి మరలచదివి వినిపించితిని. అతను అది యంతయూ సరిగా నున్నదనెను తరువాత అతను నాముందరనే స్టేటుమెంటుక్రింద సంతకము చేసెను. ఇదే స్టేటుమెంటు. దీనిలో ప్రతిపేజీలోనూ పచ్చయ్య నేనూ సంతకం చేసితిమి. (సదరుసమయములో అప్రూవరగు పచ్చయ్య కోర్టులోనికి తీసికొని రాబడెను. అతనిపైపు చూపించుచూ కలెక్టరుగారి క్రింది విషయము నుడివిరి) నేను స్టేటుమెంటు రికార్డు చేసినది తివవద్దనుండియే (తరువాత కలెక్టరుగారు అప్రూవరు నేరము ఒప్పుదల స్టేటుమెంటునంతటినీ చదివి వినిపించిరి) ఈ స్టేటుమెంటు నిందితుడు లేకుండా చదివితిని. ఈస్టేటుమెంటు స్వస్థచిత్తముగలిగియే చేసినట్లు నేను విశ్వసించితిని.

క్రాసుపరీక్షలో ఎం. కె. వి. ... పోలీసువారు ఈస్టేటుమెంటు కొరకు తనను అడిగినదనియూ, తాను యిచ్చియుండినదనియూ, చెప్పెను. పి. వి. ... వారు జిల్లామేజిస్ట్రేటుగారు తావచనన్నారని, కాని అడిగినదనియూ సాక్షి చెప్పెను.

ఇంతటితో నేటి విచారణ ముగిసెను. కేసు మరల 12, 13 తేదీలకు వాయిదా వేయబడెను.

తూ. గో. జిల్లాబోర్డు ఎన్నికలు

ఓటర్లకు రైతులను హెచ్చరించు వారి విజ్ఞప్తి

ఈ నెల 19 వ తేదీన జరుగబోయే జిల్లాబోర్డు ఎన్నికలు జరుగనున్నవి. జిల్లాలోని 52 నియోజకవర్గములలో 51 స్థానములకు కాంగ్రెసు అభ్యర్థులను నిలువబెట్టియున్నారు. కాంగ్రెసు నిలికబోర్డుకు దరఖాస్తులు వేసినవారిలో కొందరు నిలికబోర్డు తమ్ము సెలెక్టు చేయుతేదనే అపేక్షతో స్వతంత్రంగా నిలబడి కాంగ్రెసుపోటీ చేస్తున్నారు. మరికొందరు తమ అనుచరులను ప్రోత్సహించి కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోటీచేయిస్తున్నారు. ఇది చాలవిచారకరమైన విషయం. కాంగ్రెసు శిక్షణకు, కట్టుబాటుకు భంగకరమైన విషయం. నిలికబోర్డుకు అభ్యర్థుల నియమించుటలో అనేక సాధక బాధకాలుండవచ్చు. పొరపాటులుకూడ ఉండవచ్చు. అంతమాత్రమున కాంగ్రెసును దిక్కరించి పనిచేయుట తగనిపని. అది కేవలం పదవీవ్యామోహాన్ని సూచిస్తుంది. మేధన పాటుపడుతున్నాం, ప్రజలమధ్య పలుకుబడి పోగొట్టుకుంటున్నాం, ఐకమత్యాన్ని, బలాన్ని పోగొట్టుకొని స్వాతంత్ర్యపోరాటాన్ని బలహీనపరుస్తున్నాం. కొన అట్టివా రందరు తమ అభిప్రాయం మార్చుకొని ఐకమత్యంతో కాంగ్రెసుకు విజయాన్ని చేకూర్చ కోరుచున్నాను. కాంగ్రెసుకు వ్యతిరేకంగా నిలబడిన కొందరు అభ్యర్థులు రైతుప్రతినిధులమంటూ రైతుసంఘం పేరు చెప్పుకొని ప్రచారం సాగించుకొనుచున్నారు. అది పట్టబూటకము. రైతుసంఘం కాంగ్రెసుకు వ్యతిరేకంగా అభ్యర్థులను నిలుపుటగాని, ప్రోత్సహించుటగాని చేయలేదు. అట్టిపని ఎన్నడుచేయదుకూడాను.

సామ్రాజ్యవాద వ్యతిరేకశక్తులన్నింటినీ కేంద్రీకరించి జాతీయ అంతిమ పోరాటమునకు సంసిద్ధులను కావలసిన యీ సమయంలో, అభివృద్ధినిరోధకములను యిట్టి చిల్లకలు కలుగజేసి ఐకమత్యం భంగంచేయుట కూడనిపని. కాబట్టి వేరాభిప్రాయములకు తావిచ్చుక కాంగ్రెసుకు అభ్యర్థివిజయము చేకూర్చవలసినదిగా కోరుచున్నాను.

సి. సత్యనారాయణదాసు,
ప్రధానకార్యదర్శి.
తూ. గో. జిల్లాకాంగ్రెసు సంఘం.

ఆదోని

ఆదోని, అక్టోబరు 5:—

కాటన్‌మార్కెట్టు కమిటీ ప్రెసిడెంటుగారైన శ్రీ, గానిగె నల్లికార్జునప్పగారికి, గౌరవార్థముగా ఆదవాని వీరన్నయ్య కృష్ణమూర్తిరావుగారు ఇండియన్ బ్యాంకులో నొక టేబిల్ నొవర్చిరి. (స్వ. వి.)

జెయిలునకు తిరిగిపంపివేసి మరునాడు 11 గంటలకు హాజరుపెట్టవలసినదని ఉత్తరువు లిచ్చితిని. ఆప్రకారము మరునాడు అతనిని కోర్టులో హాజరు పెట్టిరి. అపుడు కోర్టు భవనమునందు గాని, కోర్టు ఆవరణ సరిహద్దులో గాని, పోలీసు వారెవరూ లేకుండా చేసితిని. నిందితుని తీసుకొని వచ్చిన కాన్‌స్టేబిలునుకూడ కోర్టు ఆవరణ వెలుపలికి వెళ్లవలసినదని ఆజ్ఞాపించితిని.

తరువాత నేను మరల పచ్చయ్యను పైన ఉదహరింపబడిన రీతిని హెచ్చరించితిని. అతనిమనస్సులో పోలీసువారి ఒత్తిడిగాని, భయముగాని, ఏమియూ లేవని నేను గ్రహించుకొనుట కతనిని ప్రశ్నలు వేసితిని. స్టేటుమెంటులో అతనిని వేసినప్రశ్నలు, జవాబులుకూడ వ్రాసితిని. స్టేటుమెంటు క్రింద నేనొకనోటు వ్రాసితిని. అందు నిందితుడు పచ్చయ్య యువకుడనూ, మేధావంతుడును యనియు తాను ఆంధ్రవిశ్వవిద్యాలయములో బి ఏ ప్యాసైతినని చెప్పెననియు ఇంగ్లీషు బాగుగా మాట్లాడును, అర్థముచేసికొనగల శక్తిగలవాడనియు వ్రాసితిని. అతను చేయబోవు స్టేటుమెంటు పూర్తిగా స్వబుద్ధివలననే చేయుచున్నాడని నేను పూర్తిగా సంతృప్తి నొందితిని తరువాత స్టేటుమెంటును వివరముగా రికార్డుచేసితిని చదివి పచ్చయ్యగా వించిన నేరము ఒప్పుదల స్టేటుమెంటులోక్క సత్యమైన సరియైన రికార్డు నేను స్టేటుమెంటు రికార్డు చేయుటకు ముందు ఇండియన్ పీనల్‌కోడు 164 వ సెక్షనులోని విషయములూ, ఇతర రూల్సునూ అతనికి వివరించితిని. స్టేటుమెంటు వ్రాయుట పూర్తియైన తర్వాత అతనికి మరలచదివి వినిపించితిని. అతను అది యంతయూ సరిగా నున్నదనెను తరువాత అతను నాముందరనే స్టేటుమెంటుక్రింద సంతకము చేసెను. ఇదే స్టేటుమెంటు. దీనిలో ప్రతిపేజీలోనూ పచ్చయ్య నేనూ సంతకం చేసితిమి. (సదరుసమయములో అప్రూవరగు పచ్చయ్య కోర్టులోనికి తీసికొని రాబడెను. అతనివైపు చూపించుచూ కలెక్టరుగారి క్రింది విషయము నుడివిరి) నేను స్టేటుమెంటు రికార్డు చేసినది తివవద్దనుండియే (తరువాత కలెక్టరుగారు అప్రూవరు నేరము ఒప్పుదల స్టేటుమెంటునంతటినీ చదివి వినిపించిరి) ఈ స్టేటుమెంటు నిందితుడు లేకుండా చదివితిని. ఈస్టేటుమెంటు స్వస్థచిత్తముగలిగియే చేసినట్లు నేను విశ్వసించితిని.

క్రాసుపరీక్షలో ఎం. కె. వి. ... పోలీసువారు ఈస్టేటుమెంటు కొరకు తనను అడిగినదనియూ, తాను యిచ్చియుండినదనియూ, చెప్పెను. పి. వి. ... వారు జిల్లామేజిస్ట్రేటుగారు తావచనన్నారని, కాని అడిగినదనియూ సాక్షి చెప్పెను.

ఇంతటితో నేటి విచారణ ముగిసెను. కేసు మరల 12, 13 తేదీలకు వాయిదా వేయబడెను.

ఆంధ్రరాష్ట్ర ప్రచారం

అమలాపురం, అక్టోబరు 6:—

"ప్రస్తుత రాజకీయాలు, మనకర్తవ్యము" గూర్చి సమ్మిళిదల సంకట సుబ్బారావుగారు (బెజవాడ) నిన్నటి యిచ్చట గంభీరముగ నుపన్యసించిరి. గిడుగు వెంకటరత్నంగారు అధ్యక్షత వహించిరి. యువ్వం, భారతదేశ ... భారతి స్వరాజ్యసమస్య ఆంధ్రరాష్ట్ర విషయముల గూర్చి సుబ్బారావుగారా యుపన్యాసమునందు ఆంధ్రరాష్ట్రం అత్యావశ్యకమనినీ, యిందులకు కేవల తీర్మానములతో లాభంలేదనినీ, ఆంధ్ర శాసనసభ్యులు రాజీనామాలిచ్చి తిరిగి రెన్నుకోబడవలెననినీ, వీరాల, పేరాలవలె యీ కోనసీమ యీ ఉద్యమంలో ముందంజవేసి నాయకత్వంవహించి, చారిత్రాత్మకం కావలెననినీ, సుబ్బారావుగారు చెప్పారు. (స్వ. వి)

ఇండియన్ మెడికల్ సెంట్రల్‌బోర్డు

8-8-39 తేదీన గజిటులో గవర్నమెంటువారు పై సెంట్రలుబోర్డు ఎలక్షనుల ఓటర్ల లిస్టునిస్తు సుమారు 5000 మంది వోటర్ల పేరుతో ప్రకటించిరి. మిగతా 7000 వోటర్లు తమ పేర్లు వోటర్ల లిస్టులో చేర్చునంతవరకు ఎలక్షనల నిలుపుజేయవలెనని ఆందోళనచేసిరి. దాని ఫలితముగా లోగడ గవర్నమెంటువారు ఈనెల 3 తేదీని ప్రకటించెదనన్న ప్రైవేటోటర్ల లిస్టును ప్రస్తుతము ప్రకటింపకుండుటకు, మిగిలిన 7000 మంది వోటర్లను లిస్టులో చేర్చుటకు నాన్ మెడికలు ఆఫీసరును సెంట్రలుబోర్డు సెక్రటరీగా నియమించుచు 3 వ తేదీన గజటులో ప్రకటించిరి.

కావున 12000 వోటర్ల లిస్టు పూర్తిగా ప్రకటింపబడువరకును అనగా నవంబరువరకును సెంట్రల్‌బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసన్ యెన్నికలు జరుగవని నిశ్చయమైనదను సంగతిని వైద్యలోకము గుర్తింపవలెనని మనవిచేయుచు యీలోపున సావకాశముగ విచారించి తగిన యభ్యర్థులను నిలుపుకొనవలెనని భిషగ్వరులను కోరుచున్నాను.

ప్ర. తిరువేంకటాచార్య,
కొవ్వూరుతాలూకా ఆయుర్వేద ప్రచారక కాంగ్రెసుసంఘ కార్యదర్శి

కొల్లేటిభూములనుగురించి సభ

కొల్లేటి ప్రాంతములోని భూములను దాళ్వా వ్యవసాయమునకు ఏయేటి కాయేడు గవర్నమెంటువారు రైతులకు, నిమ్నజాతులవారికి వ్యవసాయమునకు శిస్తుకు ఇచ్చుచున్నారు. అనేక మంది రైతులు నిమ్నజాతులవారి పేరట దరఖాస్తులు చేయించి, భూములను కవులుకుపొందితామే అనుభవించుచున్నారుగాని, నిమ్నజాతుల వారికి నిజముగా సహాయము కలుగుట లేదు. ఈ విషయములో చేయతగు పనిని గూర్చి సంప్రతించుటకు అక్టోబరు 12 తేదీ మధ్యాహ్నము గం. 1 కు పూళ్లగ్రామములో పంచాయతీ బోర్డు గ్రంథాలయమువద్ద యొక సభ జరుగును. ఈ విషయములో అభిమానము, అనుభవము గల మిత్రులెల్లరు నాటిసభకు తప్పక దయచేసి తగినసలహాల నొసంగవేడెదను.

తాడిమేటి కుటుంబశాస్త్రి
కార్యదర్శి,
జిల్లా హరిజన సేవకసంఘము, నిడదవోలు.

ఆంధ్రదేశ వ్యాయామ పోటీ ప్రదర్శనములు

ఆంధ్రదేశ కేంద్రమగు రాజమండ్రినగరమున ఈ నెల 19 నుండి ఆంధ్రపార్లమెంటువారిచే కుస్తీ, చెడ, బాణా, పోటీప్రదర్శనములు జరుపబడును. గెలుపొందినవారికి బహుమానము లీయబడును. దరఖాస్తు ది 10 తారీఖులోపల యీ దిసవనున్న అడ్రసుకు పంపవలెను.

పండ్రంగి కేశవరావు,
అగ్రశుడు, ఆంధ్రపార్లమెంటు.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసుసభ్యుల సంఖ్యలు

ఏలూరు, అక్టోబరు 6:—

పశ్చిమగోదావరి జిల్లాలో ఈ సంవత్సరము ముత్తము 33122 మంది ప్రాథమిక కాంగ్రెసు సభ్యులక్రింద చేరిరి. వీరిలో నరసాపురం తాలూకా 9509, తణుకు తాలూకా 5862, ఏలూరు తాలూకా 5714, భీమవరం తాలూకా 5058, కొవ్వూరు తాలూకా 3557, తాడేపల్లి తాలూకాలో 26999, చింతలపూడి తాలూకాలో 766 మందియు సభ్యులు చేరియుండిరి. మొత్తము సభ్యులలో 27836 మంది గ్రామప్రాంతములలోనూ, 5785 మంది పట్టణముల లోనూ 3388 పట్టణములలో కేరినవారు, ఏలూరులో 1379, నర్సాపురం 48, పాలకొల్లు 2776, తణుకు 866, అత్తిలి 586, పెనుగొండ 202 మందియూ చేరియుండిరి. గత సంవత్సరము జిల్లా ముత్తములో 12 వేలమంది చేరిరి.

పరిశ్రమల శాఖాధికారి

రాజమండ్రి, అక్టోబరు 6:—

ఇండస్ట్రీసు డైరెక్టరువారు యల. ... గారికుగాను నిన్న ఎగుమతులకు సిద్ధపరచు మిల్లును సమీపించి ఇండస్ట్రియల్ స్కూలును మారిచి. 3 వ తేదీని పాఠశాల ఎంటరెన్సుగా రను శ్రీ మాగంటి బాపినీడుగారు స్థానిక ఇండస్ట్రియల్ స్కూలును మారిచి.

(స్వ. వి.)

మీరటులో మతకలహములు

ముగ్రి కొట్లాటలుజరిగిన ప్రదేశమును మూసుట

మీరటు, అక్టోబరు 7:—

మతకలహములవలన చేర్పడిన స్థితినిగూర్చి అధికారులతోనూ, అనధికారులతోనూ గాక పోలీసు మంత్రి మౌలానా అస్ఫాక్ మహమ్మద్ ఇబ్రహీంగారు చర్చలు జరిపిరి తరువాత ఆయన ఆసుపత్రిని, గాంధీఆశ్రమమును, పోలీసుస్టేషనును దర్శించిరి. నగరము నేడుదయము శాంతముగా నుండెను. మహమ్మదీయులు గుడికాణములు తెరిచిరి కాని హిందువు లింకను తెరువలేదు. ఇటీవల జరిగిన కొట్లాటల సందర్భమున యింకను 6 సుర అరెస్టు చేయబడెను. రెండురోజుల క్రిందట కొట్లాటలు జరిగినస్థలముల నన్నిటికిని వాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంగారువెళ్లి పరిశీలించిరి. ఆ తావులలో నివసించువారిని ఆయన ప్రశ్నలు వేసి వారు చెప్పుదానిని సావధానముగా వినెను.

(అ. ప్రె.)

ఘస్కరులఆజ్ఞోల్లంఘనము

లక్నోలో 21 మంది అరెస్టులు

లక్నో, అక్టోబరు 7:—

144 సెక్షనును ఉల్లంఘించినందుకు 20 మంది ఘస్కరులు నేటి సాయంకాలము అమీనాబాదు పార్కులో అరెస్టుచేయబడిరి (అ. ప్రె)

బీహారురాష్ట్రకోఆపరేటివు కమిటీ

శ్రీ రామదాసుపంతులుగారు అధ్యక్షులు

రాజమహేంద్రవరము, అక్టోబరు 6:—

బీహారు రాష్ట్ర గౌరవనమువారిచే ఏర్పాటు చేయబడిన కోఆపరేటివు కమిటీకి బీహారు గౌరవనమువారు గౌరవనీయులగు శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారిని అధ్యక్షులుగా నియమించిరి. (స్వ. వి.)

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం 38 వ వార్షికోత్సవము

హైదరాబాదు, అక్టోబరు 4:—

హైదరాబాదు సుల్తానుబజారునందు నెలకొన్న శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయపు వార్షికోత్సవము నిలయపు భవనమందు యీ నెల 18, 19, 20 తేదీలలో జరుగునని కార్యదర్శి గారైన శ్రీయుత వల్లూరి బసవరాజుగారు తెల్పుచున్నారు. ఈ సందర్భమున యథాప్రకారం కవి, పండిత సమ్మేళనము కూడ జరుగును. తత్సమావేశమునకు శ్రీ శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు అధ్యక్షత వహింపగలరు.

(స్వ. వి.)

బరంపురం

బరంపురం, అక్టోబరు 5:—

నిన్నరాత్రి శ్రీకన్యకాపరమేశ్వరి వైశ్య బాలసంఘము వారి ఆహ్వానముకొరకు శ్రీజటాధరేశ్వరస్వామి వారి ఆలయములో గణపతి నవరాత్రి మహోత్సవ సందర్భమున విజయనగరం మహారాజావారి సంగీత కళాశాలాధ్యక్షులు అగు శ్రీద్వారం వెంకటస్వామినాయుడుగారి వేణుగీతాలు వాద్యము జరిగెను. వారి శిష్యులగు మాలెల్ల కేశవరావుగారు సహకారవాయిద్యమును, శ్రీ కోలంకి వెంకటరాజుగారు మృదంగ వాద్యమును గావించిరి.

డా. అనిబిసెంటు వర్ధంతి

దివ్యజ్ఞాన సమాజసంఘ యాజమాన్యమున డా॥ అనిబిసెంటు వర్ధంతి మండా అప్పారావుపంతులుగారి యింట జరుపబడెను. (స్వ. వి)

భీమునిపట్టణము

భీమునిపట్నం, అక్టోబరు 5:—

మ్యునిసిపల్ హైస్కూలులో 18 సం॥నుండి క్రాయింపను, డ్రిల్లుమాస్టరుగా పనిచేసి రిటైరు అయిన శ్రీ అప్పా సన్యాసిరావునాయుడుగారి గౌరవార్థము 2 తేదీని సాయంత్రము 4-30 గంటలకు హైస్కూలు ఉపాధ్యాయులు అల్పాహారము నొసంగిరి. వారి సుజనాతిశయములను గూర్చి ప్రధానోపాధ్యాయులు, పాత ఉపాధ్యాయులు ముచ్చటించిరి. (స్వ. వి.)

500 హిట్లరులు

సంస్థానాధీశుల గూర్చి గాంధి వ్యాసం

సర్ సి. పి. గారికి హితము

బొంబాయి, అక్టోబరు 7:—

"సంస్థానాధీశులు నిరంకుశాధికారులుగ కాక, ప్రజాప్రతినిధులుగ బ్రిటిషు ప్రభుత్వములకు ఎక్కువ సేవ చేయగల్గుదురు" అని మహాత్మా గాంధిగారు నేడు హరిజనులలో "దురదృష్టవంతులను తిరువాంకూరుప్రజలు" అను వ్యాసమునందు వ్రాసిరి.

తిరువాంకూరులో రాజ్యాంగసంస్కరణములు నిలిపివేయుట సహేతుకముగ లేదని చెప్పుచు యిట్లనిరి.

"పేర్వడిన రాజ్యాంగవేత్తయు న్యాయవాదియు నగు సర్ సి. పి. రామస్వామయ్యగారు, రాజకీయసంస్కరణములు నిలిపివేసి ఆందోళన చేసినచో హితకార్యము నని సంస్థానపు కాంగ్రెసును హెచ్చరించుటవలన ఆతడు తిరువాంకూరుప్రజలకును బ్రిటిషుప్రభుత్వమునకును చాల హాని చేసిరని చెప్ప సాహసించుచున్నాను."

"ఈ రోజులలో ప్రతి సంస్థానాధీపుడును నిరంకుశాధికారములు కలిగి యున్నాడు హిట్లరునకు అంతకన్న ఎక్కువ అధికారములులేవు. ప్రజా ప్రభుత్వముల రక్షక కర్

Advertise in Andhra Patrika,
The Premier Telugu Daily,
& increase Your Sales.

ఆంధ్రపత్రిక

1939 సం॥ అక్టోబరు 8 తేది ఆదివారము

ఆంధ్రపత్రికలో
మీ ప్రకటనలను ప్రచురించి
వ్యాపారమును వెంపొందించుకొనుడు.

కేంద్రంలో ప్రజాప్రతినిధి ప్రభుత్వం

వెంటనే చర్య అవసరమని బ్రిటిషుపత్రిక హెచ్చరిక

వాతావరణం ఆశాజనకంగా ఉన్నదని బెంగాలుమంత్రి సర్కారుగారు

"అల్పసంఖ్యాకసంఘాలు అడ్డుతగులరాదు"

లండను, అక్టోబరు 7:—

బ్రిటిషు పత్రికయైన మాంచెస్టరు గార్డియను ఇండియాలో కాంగ్రెసు, ముస్లింలీగు, మితవాద, సంస్థావే ప్రతినిధులుగల ఒక వార్ కాన్సిలును తాత్కాలికంగా వెంటనే నియమించాలనీ, కేంద్రంలో ఏమాదిరి ప్రభుత్వం ఉండాలో వైస్రాయితో కలిసి నిర్ణయించే పని ఈ కాన్సిలుకు ఒప్పగించాలనీ తన సంపాదకీయంలో ఈవిధంగా వ్రాసింది:—

"వైస్రాయిగారు భారతీయప్రముఖులతో జరుపుతున్న సంప్రతింపులు ఆశాజనకమైన ఇంగ్లండు ప్రభుత్వంవారికి వారు నివేదిక సమర్పించిన తరువాత గాని, కాంగ్రెసు అడుగుతున్న కోరికలకు ప్రభుత్వరీత్యా సమాధానం చెలవడటం సంభవం కాదు. ఇండియాను సంతృప్తిపరచగల చర్యను వెంటనే తీసుకుని ఇండియాయొక్క మనఃపూర్వకమైన సహాయం ఈ యుద్ధసమయంలో పొందుదామనే భావం ఇంగ్లండు దేశ ప్రజలలోగాని పార్లమెంటు సభ్యులలోగాని ఇంతవరకు కనబడకపోవటం దురదృష్టం.

ఇండియాకు స్వపరిపాలన ప్రసాదించటమే తమ ఉద్దేశ్యం అని ఇంగ్లండు ప్రభుత్వంవారనే కమార్లు ప్రకటనలు చేశారు. అన్ని దేశాలయొక్క స్వాతంత్ర్యం నిలబెట్టటమే, తాము యుద్ధంలోదిగిన ఉద్దేశ్యము అని ఇంగ్లండు ప్రభుత్వంవారు స్పష్టం చెయ్యటం ఆవశ్యకం.

ఈ ఉద్దేశ్యాన్ని ఇండియాలో అమలుపరచడానికి తగిన చర్యలు తీసుకునేటప్పుడు ఆ దేశంలో వివిధసంఘాలమధ్య ఉన్నకలహాలూ, దేశరక్షణావసరాలూ, ఈ మొదలైన పరిస్థితులను లెక్కకు తీసుకొనక తప్పదు. ఇండియాలో ప్రజాప్రతినిధి ప్రభుత్వము ఏర్పాటు చెయ్యకుండా ఆలస్యం చెయ్యడానికి పై రెండూ సాకులుగా చెబుతున్నామని అపోహ పడటానికి వీలులేకుండా, భారతప్రజలలో నమ్మకంపుట్టించే చర్య వెంటనే తీసుకోవాలి.

అన్నిసంస్థలలోకీ, ఇండియాలో కాంగ్రెసే చాలా బలంగల సంస్థయైనప్పటికీ, అచ్చగా దాని అభిప్రాయంమాత్రం తీసుకుంటే చాలదు. ఎందుకంటేముస్లింలీగుచేసినప్రకటననుబట్టిచూస్తే ముస్లింలీగు ఆంగ్ల పరిపాలనలోకన్న, కాంగ్రెసులోనే ఎక్కువఅవిశ్వాసమున్నట్లు బోధపడుతున్నది. ముస్లింలీగు కాక సంస్థానాధిపతులు వేరే ఉన్నారు. వాయిదావేసిన ఫెడరేషనుకుబదులు కేంద్రంలోఎట్టి ప్రభుత్వం ఉండాలనే విషయంలో వారి అభిప్రాయం తెలుసుకోటంగూడా ముఖ్యం. రాష్ట్రాలలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుండి, కేంద్రంలో ప్రజలకు బాధ్యతవహించని ప్రభుత్వం ఉండటం విపరీతంగానే ఉన్నది. కాబట్టి కేంద్రంలో ఏవిధమైన ప్రజానిధి ప్రభుత్వం ఉండాలో వైస్రాయితో కలిసి నిర్ణయించడానికి, కాంగ్రెసు ముస్లింలీగు సంస్థానమితవాద ప్రతినిధులుగల తాత్కాలిక "వార్ కాన్సిలు" నొకదానిని ఏర్పాటుచెయ్యటం ఉత్తమం. ఇటువంటి సద్యోచర్యవల్ల భారతీయులకు సంతృప్తి కలుగుతుంది."

బ్రిటిషు లిబరల్‌నాయకుని ప్రకటన

బ్రిటిషు లిబరల్ పార్టీనాయకులైన సర్ ఆర్చిబాల్డు సింక్లరుగారు లండనులో నున్న ఇండియా లీగుకు కార్యదర్శియైన కృష్ణమీనను గారికి లేఖారూపంగా ఇట్లా వ్రాశారు:—

"ఇప్పటి యుద్ధం ఎటువంటిదంటే, జర్మనీ యుద్ధంలో గెలిస్తే మా లిబరల్ పార్టీవారి ప్రజాస్వామిక సిద్ధాంతాలు ప్రపంచంలో అంతటా కొన్నితరాలవరకూ కాకపోయినా, కొన్ని సంవత్సరాలవరకైనా అణగారి పోతవి. నాజీ జర్మనీ అపజయం పొందితే, ప్రజాస్వామిక సిద్ధాంతాలను ఎక్కువ బాగా అమలుపరచడానికి నికరమైన ప్రయత్నం చెయ్యడానికి బ్రిటిషు ప్రజల కవకాశం కలుగుతుంది. అప్పుడు ఇండియా దేశంయొక్క సమస్యలను ప్రజాస్వామికసిద్ధాంతాల కనుగుణంగా పరిష్కరించటానికి మా పార్టీవారు గట్టి ప్రయత్నం చేస్తారని హామీనం కెయ్యగలను. బ్రిటిషువారు ఇంగ్లండుదేశపు సమస్యలలోనూ, భారతీయులు తమదేశపు సమస్యలలోనూ మునిగియుండటం సహజమైనప్పటికీ, రెండు దేశాలవారికీ మధ్య సంపూర్ణమైన మైత్రి ఉండాలనీ, ఇండియా ప్రజల రాజకీయ స్వాతంత్ర్యం కోసమూ, ఆర్థికౌన్నత్యదయం కోసమూ పాటుపడే అవకాశం మాకు లభించాలనీ మేము కోరుతున్నాము.

కాని ప్రస్తుత సమయంలో మాత్రం మన ఏకైక కర్తవ్యం ఏమిటంటే, అమెరికాలోను, యూరోపులోనూ, ఇండియాలోనూ సర్వులూ, వివిధదేశాల స్వాతంత్ర్యానికి భంగకారులని ఎవరినైతే పేరొక్కంటున్నారో అట్టి ప్రస్తుత జర్మనీ పరిపాలకులను ఓడించటం. ఏ దేశపు ప్రజలాదేశాన్ని పాలించాలనే ప్రజాప్రతినిధి సూత్రాలపట్ల నమ్మకం ఉన్న ప్రతివారూ తమ తెలివినీ, శక్తినీ, ధైర్యాన్నీ వినియోగిస్తేనే ఈ విజయం సమకూరుతుంది" (రూటరు)

బెంగాలుమంత్రి సర్కారుగారి ప్రకటన

కలకత్తా అక్టోబరు 7:—

బెంగాలు మంత్రి నళినీరంజన సర్కారుగారీక్రింది ప్రకటన చేస్తున్నారు:—

"యుద్ధమనే సందర్భం మూలంగా మనదేశం యొక్క రాజకీయ వాతావరణంలో కొన్నిమంచిమార్పులు తోస్తున్నవి. కాని ఇంతవరకు గడిచిన కొన్నివారాల అనుభవాన్ని పట్టిచూస్తే ఈ మార్పులు నెలకొని అమలుజరుగటానికి కొన్ని పెద్దప్రతిబంధకాలున్నట్లు విశదమైనది.

ఇండియామంత్రి ప్రకటన మూలంగా నిరాశ చెందవలసినపని లేదు

ఇండియామంత్రిగారు పార్లమెంటు ప్రభువులసభలో ఇండియానుగురించి మాట్లాడుతూ చేసిన ప్రకటన భారతీయులకు అనుకూలంగా ఉన్నదని అనడానికి వీలులేదు. 1914 లో ఈరీతిగా మాట్లాడిఉంటే సరిపోయ్యేది. కాని 1939 లో గూడా ఇండియామంత్రిగా రట్లాండే మాట్లాడారు. అందులోనూ ఇది యుద్ధంజరుగుతున్నసమయం భారతీయుల సదభిప్రాయం అక్కరయైన సమయం. ఇండియామంత్రిగారి వాక్కులతో మనం నిరాశ చెందవలసినపనిలేదు. పార్లమెంటు కామన్సు సభలో సభ్యులడిగిన ప్రశ్నలనూ, కామన్సు సభలో ప్రతికూలపక్ష నాయకులైన మేజరు అట్లీగారుచేసిన ఉపన్యాసాన్నీ, మాంచెస్టరు గార్డియను న్యూస్టేట్సుమెను నేమను మొదలైన బ్రిటిషుపత్రికల అభిప్రాయాలనూ గమనిస్తే, బ్రిటిషు ప్రజాభిప్రాయం మనకెంత అనుకూలంగాఉన్నదో, ప్రపంచపు జనసంఖ్యలో ఐదవవంతైన మనకు, పరిపాలనా స్వాతంత్ర్యం ఇయ్యకుండా, ప్రజాస్వామిక సూత్రాన్ని నిలబెట్టి వివిధదేశాల స్వాతంత్ర్యాన్ని కాపాడడానికే యుద్ధం సాగిస్తున్నట్లు ఇంగ్లండు ప్రకటించటంలో ఉన్న వైరుధ్యాన్ని బ్రిటిషుప్రజలు ఏంత బాగా గ్రహించారో వెల్లడిఅవుతుంది. ఇండియా మంత్రిగారిమాట తుదిమాట కాదనటానికి, మన వైస్రాయిగారు ఇండియా మంత్రిగారి ప్రకటనను అటుంచి, భారతీయ నాయకులకోరికలేమిటో స్వయముగా అడిగితెలుసుకుంటూ ఉండటమేనిదర్శనం. నేనుస్వయంగా బ్రిటిషు వర్తకప్రముఖులతో సంప్రతించి చూశాను. కనడా మొదలైన అధినివేశదేశాలకున్న రాజకీయపుహోదా ఇండియాకు గూడా ప్రసాదించాలనే వారి అభిప్రాయం. విచ్చలవిడిగా అంత స్వాతంత్ర్యం వెంటనే ఇస్తే ఇండియాలో తమ వర్తకానికి భంగం కలుగుతుందేమోనని వారి భయం. ఆ భయం నిరాధారమని మనం వారికి నచ్చచెప్పటం చాలా సులభం.

చాలా ఆశాజనకంగా ఉన్నది

కాంగ్రెసు ప్రకటనపట్ల వైస్రాయిగారూ, ఇండియాలో ఉన్న ఆంగ్లేయులూ, ఇంగ్లండులో ప్రజలూ వ్యక్తంచేసిన వైఖరిని పరిశీలిస్తే, యుద్ధంలో ఇండియా సర్వవిధాలా సహాయం చేసేటట్లయితే, భారతీయులకు స్వపరిపాలనాధికారం ఇయ్యడానికి ఇంగ్లండుసిద్ధంగా ఉన్నట్లే గోచరమవుతున్నది. ఇండియా యొక్క స్వపరిపాలనాధికారం గుర్తిస్తే, యుద్ధంలో ఇంగ్లండుకు అన్నివిధాలా సహాయం చేసేటట్లు మహాత్మాగాంధిప్రభృతులూ సంగేమాని కవకాశంలేకుండా ప్రకటనలు చేశారు.

రష్యా శత్రుత్వంవహిస్తే

ఇండియా రాజ్యాంగవిధానం నిర్ణయం, ఇంగ్లండు - ఇండియా సంబంధముల నిర్ణయం - ఇత్యాది సమస్యలకంటె చాలా పెద్ద సమస్యలే ప్రస్తుత సమయంలో బయలుదేరుతున్నవి. రెండు ఖండాలలోవ్యాప్తమై, యుద్ధసామర్థ్యం బాగా అలవరచుకున్నరష్యా దేశం జర్మనీతోకలిసి మనమీద యుద్ధంప్రకటిస్తే అప్పుడుకూడా మనలోమనం కలహించుకుంటూ ప్రొద్దుపుచ్చుకుంటుంటే, యుద్ధంచెయ్యవలసిన అవసరంలేకుండానే, రష్యా మనను జయించగలదు.

ఐకమత్యం చాలాప్రధానం

కాబట్టి ప్రస్తుతి అసాధారణపరిస్థితుల్లో మనం అందరూ ఐకమత్యంగా ప్రవర్తించటం చాలాముఖ్యం. ఇంతవరకు అటువంటి ఐకమత్యం కుదరకుండా ఉన్నందుకు బాధ్యత తాము వహించవలసి వస్తుందని జిన్నాగారు గ్రహించి ఇకముందు తమవైఖరి మార్చుకోవాలి.

సర్ ఎస్. రాధాకృష్ణన్‌గారు

మైసూరు మహారాజాగారి ఆహ్వానము

కలకత్తా, అక్టోబరు 7:—

కాశీ హిందూ విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు శ్రీ సర్ ఎస్. రాధాకృష్ణన్ గారు నేడు కాశీకి వెళ్లుచున్నారు. అచ్చట రెండురోజులుండి కలకత్తా తిరిగివచ్చి 11 తారీఖున మైసూరు మహారాజాగారి ఆహ్వానముపై మైసూరు వెళ్లుదురు. ఈనెలాఖరున దక్షిణదేశ పర్యటనమునుండి తిరిగి వచ్చి నవంబరు 9 తారీఖున దర్బంగా వెళ్లుదురు. కాశీ హిందూ విశ్వవిద్యాలయ గ్రంథముల సందర్భమున రాధాకృష్ణన్ గారు నవంబరు ఆఖరులో నేపాలు వెళ్లుదురు. (ఆ. ప్రె.)

సిక్కు-హరిజన తగాదా

సం॥ రా॥ ప్రధానివద్దకు సిక్కుల రాయబారము

లక్నో, అక్టోబరు 7:—

బులందసహారులో కలిగిన సిక్కు హరిజన తగాదా సందర్భమున సిక్కుల రాయబారవర్గ మొకటి సం॥ రా॥ ఆక్టింగుప్రధాని రాజీ అహమ్మద్ కిద్వాయిగారివద్దకు వెళ్లి ఈనెల 14,15, 16 తారీఖులలో బులందషహర్‌లో జరుగుచున్న మతసభి, ఊరేగింపులపై విధింపబడిన నియమములను తొలగింపవలసినదని కోరిరి. ప్రధాని సావధానముగా వారు చెప్పినదానిని విని ఈవ్యవహారమును బులందషహర్ జిల్లా మేజిస్ట్రేటు వద్దకు పంపబడెనని తెలియుచున్నది. (ఆ.ప్రె.)

అల్పసంఖ్యాకసంఘాలు అమితమైనకోర్కెలు కోరరాదు

దేశంలో తాము అల్పసంఖ్యాకులము అనే సంగతిని ముస్లిములు గ్రహించి, అధికసంఖ్యాకుల కర్థంకనులటం మానుకోవాలి. జాతియొక్క అభివృద్ధిని స్వార్థంకోసం ఆటంకపరచటం తగవుకాదు. ఈ మతసంఘాలమధ్య విభేదంగూడా అంత ప్రాముఖ్యంకాదు. భేదాలకన్న పోలికలే ఎక్కువగా ఉన్నయి. గోరంతభేదాలను కొండంతచెయ్యటంలో అర్థంలేదు. జాతియొక్క ఏకత్వాన్ని గ్రహించి మెలగాలి. పంజాబు బెంగాలు రాష్ట్రాలలో హిందువులు తాము అల్పసంఖ్యాకులము అని గ్రహించి వర్తిస్తున్నట్లే ఇతరరాష్ట్రాలలో ముస్లిములుగూడా ప్రవర్తించాలి.

ఇంగ్లండు డింతవర కనుసరిస్తున్న మార్గం శ్రేయోదాయకంకాదు

ఇండియాలో వివిధసంఘాలమధ్య భేదాలుండి భారతీయులు తమలో తాము కలహించుకుంటూ ఉండటమూ, భారతీయులు సైనికశిక్షణలేక నిరాయుధులై ఉండటమూ ఇండియాలో తన అధికారంస్థిరంగాఉండటానికి రక్షకమని భావించి ఇంగ్లండు ఇన్నాళ్లూ అనుసరిస్తున్నపద్ధతి నిజంగా ఎంతనిష్ప్రయోజనమో, ఇంగ్లండుకే ఎంత నష్టమో ప్రస్తుత యుద్ధము మూలంగా తేటపడుతున్నది. ఇండియాను పరిపాలించిన రెండు వందల ఏళ్లలో ఇండియాను వీర్యవంతమైన యుద్ధానుగుణమైన దేశంగా తయారుచేసిఉంటే, ప్రస్తుత యుద్ధంలో ఎంత అక్కరకు వచ్చేదో చెప్పనక్కరలేదు ఇప్పటికైనా అత్యావశ్యం కాలేదు. ఇండియా తన జాత్యైక్యతను గుర్తెరిగి ఉన్నది. ఇండియా శేమమూ తనక్షేమమూ ఒకటేఅని గ్రహించి భారతీయులను బలవత్తరమైన జాతిగా చెయ్యటం ఇంగ్లండుయొక్క కర్తవ్యం. ఇప్పుడు మొదలుపెట్టినా, ఆకార్యం నిర్వహించడానికి తగినశక్తి ఇంగ్లండు కున్నది ఇండియా స్వలాభమూ, ఇంగ్లండు స్వలాభమూ పరస్పర విరుద్ధంగా లేవని ఈ యుద్ధం నేటి తెల్లం చేసింది. కాబట్టి ఐకమత్యంకల జాతిగా భారతీయులను తయారుచెయ్యటానికీ, శత్రువునుండి తమదేశాన్ని తాము స్వయంగా రక్షించుకోగల సమర్థులుగా వారిని చెయ్యడానికీ ప్రయత్నపడాలి. రెండువందల ఏళ్లు ఇంగ్లండుయొక్క పరిపాలనలోఉన్న తర్వాత నేడు ఇండియా స్వరక్షణకు సమర్థంగా లేదు. ఇండియాను సర్వకాలాలలోనూ, సర్వపరిస్థితులలోనూ రక్షించడానికి ఇంగ్లండు సర్వసమర్థమై ఉండలేదు. ఈ పరిస్థితులు హర్షింపతగినవికావు.

ఈ సంగతులు గుర్తెరిగి ఇంగ్లండుతన్ని చర్య తీసుకుంటే, భారతీయులు ఈ యుద్ధంలో మనఃపూర్వకంగా కొలది పెట్టలేని సహాయం చెయ్యగలరు." (అ. ప్రె.)

భారతదేశం యుద్ధములో చేరక తప్పదు

భారతీయులు స్వరక్షణ సమర్థులు గావలెను

కాంగ్రెసుసంఘసభ్యులకు ఎం. ఎన్. రాయిగారి విన్నపము

'తనకు మాలిన ధర్మము లేదు. మనము స్వరాజ్యము సంపాదించుకొని మన ఇల్లు చక్కబెట్టుకొని ప్రపంచసమస్యల పరిష్కారమునకు బయలుదేరవచ్చును. మనసైన్యముల సమీకరణ మొనర్చుకొనిఎట్టిసంఘటననైన నెదుర్కొనుటకు సంసిద్ధులము గావలెను ప్రాథమిక కాంగ్రెసు సంఘముల ప్రజాస్వామికపద్ధతులపై నిర్మాణము చేసుకొని వచ్చుచో మనసాయకు లెట్టి తాత్కాలిక ఏర్పాటులు గావించినను మన కిబ్బందిలేదు' అని ఎం. ఎన్. రాయిగారనిరి.

డేరాడూన్, అక్టోబరు 7:—

అ. భా. కాం. సంఘసభ్యులకు కామ్రేడ్ ఎం. ఎన్. రాయిగారీక్రిందివిన్నపము గావించుచున్నారు:—

రాబోవు చరిత్రాత్మకమైన అఖిలభారత కాంగ్రెసు సంఘసమావేశమునకు హాజరగుటకు వ్యాధి నన్నాటంకపరచుచున్నది. అచ్చట చేయతీర్తానములకు ప్రతిసభ్యుడు తన ఉడుతాభక్తికి తగినట్లు తోడ్పడు పెంతయోఅవసరము. ఉల్లిష్టపరిస్థితులలో కాంగ్రెసువా రేమార్గమవలంభించవలెనో సహాయకారిగ నుండ గలందులకు నా అభిప్రాయ మొకింత వెలిబుచ్చుచున్నాను.

అంతర్జాతీయ స్థితి మనకర్తవ్యము ? గత వారములలో అంతర్జాతీయ పరిస్థితులు పూర్తిగ మారిపోయినవి. వాటిని బట్టి మన కర్తవ్యమేమో నిర్ణయించుకొనవలసిన సమయ మాసన్నమైనది. తాను స్వాతంత్ర్య ప్రజాస్వామికసంపాదక పోరాటమునందు పాల్గొనియుండుటచే భారతకాంగ్రెసు హిట్లరిజమును తుదముట్టించుటకు బ్రిటిషువారు గావించిన ప్రతిజ్ఞను ఆమోదించినది. బలహీనదేశములసదా నాహుతిగొనుచు బీభత్స మొనరించుచున్న హిట్లరిజమును తుదముట్టించుటలో చేయు ప్రయత్నములకు సదా, ఘోరజమున్న సంపూర్ణ వ్యతిరేక భావముగల కాంగ్రెసు సానుభూతి కనపరచుట సహజము.

రష్యాచర్య

హిట్లరిజమును తుదముట్టించు తన బ్రిటను అన్నంతమాత్రమున అంతర్జాతీయ పరిస్థితులు మారబోవు. అనుకున్నట్లుగనే పోలండు నాజీసేనల స్వాధీనమైపోయినది. హిట్లరిజమునకు సహాయము చేసినదులకు రష్యనులు నిందింపబడిరి. కాని వెంటనే వారు హిట్లరిజమును నాశనమొనర్చుటకు సిద్ధపడుచున్నారని వారిచర్యలే తెలుపుచున్నవి. ఉక్రేనులుమలను, తెల్లరష్యనులను నాజిలబారినుండి రక్షించుటకువచ్చిన రష్యనులు అంతటితో యూరకొనక తూర్పు ఐరోపాలో హిట్లరు ప్రాబల్యమునకు గొడ్డలిపెట్టుపెట్టిరి. ఏరాజ్యము పెరుగాత డాక్రమించునా యను భయము నేడు అంతరించినది. నాజీలు వెనుకకు నెట్టబడిరి.

పోలండు

వర్సయిల్సె సంధిచే నిర్మింపబడిన పోలండు జాతీయప్రభుత్వముగాదు. సగముపైగా ఏ కొద్ది మందిమాత్రమే అందు పోలులు. కృత్రిమముగ నిర్మింపబడిన దేశముయొక్క విముక్తియన్న అందు క్రుంగి కృశించుచున్న అల్పసంఖ్యాకుల దాస్య విముక్తియన్నమాటయే

అసలుప్రశ్న

పాశ్చాత్యదేశములు యుద్ధమునందు పాల్గొనియున్నవో భారతదేశము మడిగట్టుకొనియుండగలదా? యనునది ఒక ముఖ్యప్రశ్న. ఒకవిధముగ భారతదేశమునకు సంబంధము లేకుండగ నుండుట కష్టము దాస్యమునుండి విముక్తిఅయినప్పుడుతప్ప బ్రిటిషుసామ్రాజ్యములోనున్నంతవరకు, వెంటనే భారతదేశముగూడా అందిమిడియున్నదనియే చెప్పదగును. ఎట్టి విచారమును, నిర్లక్ష్యము లేకయే ఆర్థికముగగూడా పాల్గొనుచున్నది.

యూరోపులో ఈ యుద్ధమిటులనే సాగినచో, మనుష్యులను ధనమును వెచ్చించుమాట అటుంచగా, భారతదేశమునకు చాలా లాభముండునని చెప్పక తప్పదు. యుద్ధములో లాభసాటి బేరములు కుద్దు. కాని యుద్ధములో పాల్గొనుటకు భారతదేశముయొక్కగాని, కాంగ్రెసుయొక్కగాని ప్రధానాశయ మది యెన్నటికిని గాదు.

కాంగ్రెసు మంత్రివర్గములు

త్వరలోనే యుద్ధము ముగియవచ్చును. పైని కావసరములకు అనువగు పారిశ్రామిక వాణిజ్యాభివృద్ధి దేశాభివృద్ధి కౌటుంకములుగారు. మామూలువస్తువులపై వర్తకులు అపరిమిత లాభములు సంపాదించుటవలన ముందు జన సామాన్యమునకు చాలా కంటకముగ నుండగలదు. కాంగ్రెసు మంత్రివర్గములు తగిన ధరలు నిర్ణయించి తనచర్యలు గైకొని దీన ప్రజలను రక్షించుట వారి ధర్మము. గత కార్యసంఘ సమావేశమునకు ముందు తాత్కాలిక యేర్పాటుగావింపబడినచో కాంగ్రెసు మంత్రివర్గము లేమిచేయవలసినదియు నేను రాష్ట్రపతికి వ్రాసియుంటిని. తాత్కాలిక యొడంబడికే దేనినైన ఆమోదింపమని కోరుచో మీరందరు నాచే తెలుపబడిన హంశముల నందిమిద్దుటకు బలపరుపకోరుచున్నాను.

తుదిమాట

ఉద్రేకములవలన లాభము లేదు. కొద్దిసంస్కరణల కాశపడి మీ దృష్టిని హ్రస్వమొనరించుకొనవలదు. ప్రపంచసమస్యల పరిష్కరించుటకు భారతదేశముకూడా తోడ్పడవలెను. కాని తనకు మాలిన ధర్మము లేదు. ముందు ఇంటిని చక్కబెట్టుకొని, 'స్వాతంత్ర్యమును సంపాదించుకొని పొరుగింటిని చక్కబెట్టవచ్చును. నేటి ఐరోపా యుద్ధము సాగుగాక. ఆగుగాక. ఎట్లైనను ప్రపంచములో నూతనశకము ప్రారంభముగానున్నది. ఘోరజము చెల్లాచెదరై శిక్షణ లేకయున్నది ఈ యుద్ధము ఇటులనేసాగినచో, జర్మనీలో నిప్లవమువచ్చి హిట్లరిజము నాశనమగునటుకు సందిగ్ధము లేదు. అట్టి సందర్భములో యూరప్‌లో రష్యాప్రాబల్యము విస్తరింపగలదు. ఇంతకూ ప్రపంచమంతయూ సందిగ్ధావస్థలో నున్నది. భవిష్యత్తునందు పరిస్థితులు వెంటవెంటనే మారగలవు ఇట్టియెడ ఎట్టి సంఘటననైనను ఎదుర్కొనుటకు సర్వసన్నాహములు చేసుకొని మనము స్వయంరక్షకులముగావలెను.

ఇట్టివృష్టిని మనస్సునందుంచుకొని కాంగ్రెసు పద్ధతిని ఏర్పరచుకొనదగును. మనసేనల సమీకరణము చేసికొనదగును. కార్యవిధానము నిర్ణయించుకొనవలెను. దీనికంతకూ ప్రతి ప్రాథమిక కాంగ్రెసుసంఘముల ప్రజాస్వామికసంస్థలు నిర్మాణముగావించుట ప్రధానకర్తవ్యము. ఈకట్టుబాటుగట్టిగాచేసుకొనినచో మనసాయకు లెట్టి తాత్కాలిక ఏర్పాటులను గావించినను మనకు ఇబ్బందిలేదు.

సర్దారు పృథ్వీసింగుగారి విడుదల

గాంధిమహాత్ముని వ్యాసం

"సర్దారు పృథ్వీసింగుగారిని చివరకు యిప్పటికి దొరలనంవారు విడుదలచేశారు. వీరు 9యేళ్లు చెరసాలలోను 16 యేళ్లు అజ్ఞాతవాసంలోను గడిపి నేటికి మళ్లీస్వేచ్ఛను బడశారు. ఈ 16 యేళ్లలోను వీరు పోలీసువారికి దొరకకుండా అనేక స్థలాలలో అనేకమైన పేర్లతోను వేషాలతోను కాలం గడిపారు. గనుక యిదిస్వేచ్ఛ అనడానికి వీల్లేదు. నిరుడు నేను జూహూలో వుండగా సింగుగారు నావద్దకు వచ్చి తనపూర్వచరిత్రంతా దాపరికంలేకుండా చెప్పారు" మీరు వెంటనే పోలీసులకు లొంగిపోవడమే ముఖ్యకర్తవ్యము. మిమ్మలను విడుదల చేయించడానికి నేను ప్రయత్నంచేస్తాను. కాని నా ప్రయత్నం సఫల మవుతుందని నేను వాగ్దానం చెయ్యలేను, నా ప్రయత్నం వ్యర్థమయితే మీరు బ్రతికివున్నంతకాలం జైదులోనే వుండవలసివస్తుంది. ఇది మీకిష్టమయితే వెంటనే పోలీసువారికి లొంగిపొండి" అని నేను చెప్పాను. సింగుగారు నా సలహాప్రకారం అధికోత్సాహంతో నిర్విచారంగా పోలీసువారికి లొంగిపోయారు. ఈలాగు దాసుడు మాతలాడుతూ జీవితం గడిపేకంటె జయిలులో వుండడమే మంచిదని అతడు నిశ్చయించాడు. సింగుగారిని రావల్పిండి చెరసాలలో వుంచారు. "సింగుగారు చెరసాల నిబంధనలను మిక్కిలిశ్రద్ధగా నెరవేరుస్తూ జయిలు అధికారుల ఆదరమును బడయుగలిగారు. చెరసాలలో రాటమోదనూలునువున్నినిదకికి దారంతియ్యడం సింగుగారు నేర్చుకున్నారు. జయిలులో మొదట విరామంలేకుండ పనిచేయడంవల్ల సింగుగారు సహజంగా దృఢకాయులైనా. శ్రమఅధికమయి ఆనారోగ్యంకలిగింది" అని నాకార్యదర్శులలో ప్యారేలాలు న్నూమహాదేవదేశాయియున్నూ రావల్పిండి వెళ్లి సింగుగారిని చూచివచ్చి నాతో చెప్పారు. సింగుగారిని వదలవలెనని పంజాబు ప్రధానమంత్రి సర్ సికిందరు హయత్ ఖానుగారిని కోరుతానని మహాదేవదేశాయి నాతో చెప్పగా నేనంగీకరించాను. మహాదేవదేశాయి సింగుగారిని గురించి తెలిసిన సంగతులన్నీ నిజమే అనే నమ్మకం సర్ సికందరుగారికి కలిగింది. జయిలుఅధికారులు మొదటి నుంచి సింగుగారిని గురించి పంపుతూవున్న రిపోర్టులవల్ల సర్ సికందరుగారి నమ్మకం మరింత దృఢమైనది. మహాదేవదేశాయి రాజప్రతినిధితో కూడా సింగుగారిని గురించి మాట్లాడాడు. సర్ సికందరుగారుచాలాఉదారభావాన్ని చూపి సింగుగారిని విడుదలచేయవలసిందని వుత్తరువుచేశారు.

గతనెల 22-వ తేదీని సింగుగారు మళ్లీ సెగాను గ్రామంలో నా ఆశ్రమానికి వచ్చారు. "మీరు వకజయిలునుంచి మరివకజయిలుకు వస్తున్నారు. ఆజయిలులోకంటె యీజయిలులోనే మీకు కష్టం చాలా హెచ్చుగా వుంటుంది" అని ఆయనను చూడగానే నేనన్నాను. సింగుగారు చిరునవ్వుతో యీజయిలులో వుండడానికి అంగీకారం తెలిపారు. ఇది తనకు పరీక్షాకాలమని సింగుగారికి తెలుసును. దౌర్జన్యంవల్లతప్ప మరిదేనివల్లా స్వరాజ్యంరాదని సింగుగారు మొదటినుంచి గట్టిగా నమ్ముతూవుండేవారు. సింగుగారు అత్యధికమైన ధైర్యసాహసాలను చూపించారు. ఈవిషయంలో విప్లవకారులలో సింగుగారిని మించినవా రెవరూలేరు. తన జీవితకాలంలో సింగుగా రనేక అద్భుతకార్యాలను చేశారు. కాని తరువాత సింగుగారు ఆత్మపరీక్షచేసుకొని తనజీవితమంతా వ్యర్థమయిపోయిందని తెలుసుకొనగలిగారు.

16 సంవత్సరాలపాటు పోలీసువారికి దొరకకుండ తప్పించుకోగలగడం అందరికీ సాధ్యంకాదు. అందువల్ల విప్లవపక్షంవారు సింగుగారిని చాలా ప్రశంసిస్తూవుండేవారు. కాని చివరకు యీ అజ్ఞాతవాసచర్యమీద సింగుగారికి రోత పుట్టింది. ఈ 16 యేళ్లలోను సింగుగారు పెక్కువందలమంది యువజనులకు శరీరవ్యాయామవిద్యను బోధించారు. వీరిసహచరులలో వకరైన దక్షిణామూర్తి నానాభాయిగారి సలహాప్రకారం నిరుడు నేను జూహూలో వుండగా సింగుగారు నావద్దకు వచ్చారు. "మీరు అహింసానిరతిలో నన్నుమించిపోవాలి. నాది నిజమైన అహింసకాదు. నా అహింస పిరికివాని అహింసకాని ధీరుని అహింసకాదు. మీ రిదివరకు జాగ్రన్యపద్ధతిని ఆచరణలో పెట్టారు. కాబట్టి మీరిపుడు మనఃపూర్వకంగా అహింసానిరతులు కాగలిగితే అది మీలో సమగ్రమవుతుంది. "మహాపాతకాలు చేసినవాడే చివరకు మహాభక్తుడవుతాడు." అనే ఆర్యోక్తి భగవదనుగ్రహంవల్ల మీపట్ల సార్థకం కావాలి" అని నేను సింగుగారితో చెప్పాను.

సింగుగారు నా సలహాప్రకారం పోలీసువారికి లొంగిపోయిన తరువాత చెరసాలలో వ్రాసిన దినచర్య పుస్తకమును నాకు చూపించారు. సింగుగారిని రావల్పిండి చెరసాలలో వుంచిన మొదటి రోజున దినచర్య పుస్తకంలో సింగుగారు వ్రాసిన విషయాల నిక్కడ వ్రాస్తున్నాను.

"గాంధిమహాత్ముని సలహాప్రకారం యీవాళ మళ్లీ నేను పోలీసువారికి లొంగిపోయాను. నా వద్ద వున్నవాటినన్నిటినీ నా శరీరమును కూడా వారికి వశపరిచాను. మానవ సేవ చేయడానికి నాకు దారి కనపడక 25యేళ్లపాటు నేను చాలా కష్టాలను ఎదుర్కొన్నాను. నేను చాలా అనుభవంగల విప్లవకారు డవడంచేత నేనీలాటి ఘనకార్యాలను చేయగలిగినందుకు చాలా గర్వపడుతూనే వుండేవాడను. 1938 మే 19 వ తేదీని నేను పోలీసువారికి లొంగిపోయాను. ఈ లొంగుసేను లొంగిపోగలడమే మిక్కిలి ఘనమైన త్యాగమని నా అభిప్రాయము. ఇప్పటివరకు నేనుపరిస్తూవున్న జీవిత పద్ధతిమీద నాకు రోతపుట్టింది. అది నిరర్థకమై పోయింది. ఇటుపై నా జీవితపద్ధతి మారాలి. అందుకు నేను మృతినొందవలెనా? నూతన జీవితపద్ధతి నవలంబించాలని నేను కోరుతున్నాను, గానినిలిపోవాలని కోరడంలేదు. కనుక ఆత్మహత్య చేసుకోకూడదు అని నేను నిశ్చయించాను అని సింగుగారు 19-5-1938 తేదీని దినచర్య పుస్తకంలో వ్రాశారు. ఆ ప్రకారంగా సింగుగా రిప్పుడు సర్వవిధాలా నూతనజీవితపద్ధతినే అవలంబిస్తున్నారు. అనే వ్యాసమును గాంధిమహాత్ముడు వార్ధానుంచి నిష్కూవెరుగూ త్రెయినులో 25-9-39 వ తేదీని వ్రాశాడు.

(హరిజను)

మైసూరు సంస్థానం

స్టేటు కాంగ్రెసువారి సత్యాగ్రహమును నిలిపివేయవలె ననుట

బెంగుళూరు, అక్టోబరు 7:—

నిన్న కోలారు వద్ద అరెస్టు చేయబడ్డ 6 గురు వలంటీరులు మన్నుక్షమాపణ చెప్పెనందున వారినందరినీ వదిలేశారు. చిత్తలుదుర్గం జిల్లాలో, ముస్నూరు గ్రామంలో కల్లుదుకాణం పాకను తగులబెట్టినందులకు యిద్దరు వలంటీరులను అరెస్టుచేశారు.

స్టేటు కాంగ్రెసువారు ప్రస్తుతం యుద్ధకారణంవల్ల సత్యాగ్రహములను నిలిపివేయవలెనని కోరుతూ చాలామంది సంతకాలుచేసి వక ప్రకటనను చెరసాలలోవున్న స్టేటు కాంగ్రెసు అధ్యక్షునకు పంపుతారని రూఢిగా తెలిసింది. (అ.